https://prajapratibha.com

RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం

తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 225 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 13

ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | బుధవారం, ఏప్రిల్ 22, 2026

తమిళనాట ముగిసిన
## ఎన్నికల ప్రచారం
23న పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు



02



## తమిళ భవిష్యత్ కోసం
# ఎన్‌డీఏకు ఓటేయండి

పూర్వవైభవం రావాలంటే మార్పు రావాలి

మోడీ నేతృత్వంలో దేశానికి సమర్థ నాయకత్వం

ఎన్‌డీఏ నేతలతో చంద్రబాబు మీడియా సమావేశం





**చెన్నై, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** తమిళ ప్రజల భవిష్యత్తు కోసం తానే స్వయంగా చెన్నైకి వచ్చినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపుతో ఆలోచిస్తారని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకు ఓటు వేయాలని ఆయన కోరారు. తమిళనాడుకు పూర్వ వైభవం రావాలంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలి. దేశానికి నరేంద్ర మోదీ వంటి సమర్థ నాయకత్వం ఉంది. సరైన సమయంలో మంచి ఆలోచన చేయాలని తమిళనాడు మిగతా 2లో..

## వైసీపీ రాజకీయ
# పార్టీ కానేకాదు

రాజకీయ హత్యలకు డెన్‌గా మారింది

పార్టీ అనుమతులపై ఈసీ ఆలోచన చేయాలి

దస్తగిరి హత్యతో వైసీపీ నైజం మరింత బయటపడింది

మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** వైసీపీ రాజకీయ పార్టీ కాదని.. హత్య రాజకీయాలకు డెన్‌గా తయారైందని ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత వైసీపీకి లేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ అనుమతుల పైన ఎలక్షన్ కమిషన్ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్య వెనక ఆ పార్టీ పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పార్టీ చేసిందని మిగతా 2లో..

తమిళనాడు ప్రచారంలో
ఖర్గే వివాదాస్పద
## వ్యాఖ్యలు

మోడీని టెర్రరిస్ట్ అంటూ ఎత్తిపొడుపు

ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బీజేపీ నేతలు

అలా అనలేని మళ్లీ వివరణ ఇచ్చిన ఖర్గే

02





## బెంగాల్లో తొలిదశ ప్రచారానికి తెర

23న 152 నియోజకవర్గాల్లో పోలింగ్

బైక్ ర్యాలీలపై ఈసీ నిషేధం విధింపు

**కోల్‌కతా,ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** అసెంబ్లీ ఎన్నికల పోరుకు పశ్చిమ బెంగాల్ సిద్ధమైంది. గురువారం జరగనున్న తొలిదశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. తొలిదశ పోలింగ్ ప్రచారపర్వం ముగిసింది. ఏప్రిల్ 23న బెంగాల్‌లో 152 నియోజకవర్గాల్లో మిగతా 2లో..

## మహిళా బిల్లుపై
# అసత్య ప్రచారాలు

విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో సీట్లు పెరగాలి

అబద్దాలు ప్రచారం చేస్తున్న చంద్రబాబు

సీపీఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శలు



**విజయవాడ, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** డీలిమిటేషన్ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదం పొందినప్పుడు డీలిమిటేషన్‌తో సంబంధం మిగతా 2లో..

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు
# ఊతమివ్వాలి

ఉపాధి హామీని మరింతగా విస్తరించాలి

ఎక్స్ వేదికగా జగన్ పోస్ట్



**అమరావతి, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ మద్దతు క్రమంగా తగ్గిపోతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామీణ ప్రజలకు కీలకంగా ఉపయోగపడేజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ ఎక్స్ వేదికగా స్పందించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ఎంజీఎన్ఆర్ఈజీఏ మిగతా 2లో..

## సింగపూర్ చేరుకున్న ఏపీ మంత్రుల బృందం

సుపరిపాలన, ఆధునిక పాలనపై అధ్యయనం

వారం పాటు సింగపూర్‌లో మంత్రుల పర్యటన



**అమరావతి, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వానికి చెందిన ఏడుగురు మంత్రుల బృందం అధికారిక పర్యటన నిమిత్తం సింగపూర్ చేరుకుంది. ఈ నెల 27వ తేదీ వరకు మొత్తం ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగ నుంది. మంత్రుల సింగపూర్ పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిన విషయం విదితమే.. సుపరిపాలన, ఆధునిక పరిపాలనా విధానాలు, ఉత్తమ పాలనా పద్ధతులు అధ్యయనం చేయడం మిగతా 2లో..

## ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత

కలెక్టర్‌తో మాట్లాడి ఆరా తీసిన మంత్రి



**అల్లూరి సీతారామరాజు, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పెదబయలు ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులు మంగళవారం అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయంపై ఏపీ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెంటనే స్పందించి కలెక్టర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలు అస్వస్థతకు గురవడం ఫుడ్‌పాయిజన్ వల్ల కాదని, ప్రస్తుతం ఉన్న ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్లే అలసట, అస్వస్థతకు గురయ్యారని వైద్యులు ప్రాథమికంగా గుర్తించారని మంత్రికి అధికారులు వివరించారు. ఈ ఘటనపై మంత్రి సంధ్యారాణి జిల్లా మిగతా 2లో..

## అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్...

ఈ నెల 23న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రీన్యూ భారీ సోలార్ ప్లాంట్

రూ. 5,400 కోట్ల పెట్టుబడితో ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రం

ఈ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి పైగా ఉపాధి అవకాశాలు



**అమరావతి, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని మిగతా 2లో..



## ఇథనాల్ వాడకంపై దృష్టి సారించాలి

ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధించాలి

కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** భవిష్యత్‌లో 100 శాతం ఇథనాల్ బ్లెండింగ్ సాధించాలని కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. పశ్చిమాసియా సంక్షోభంతో ఇంధన సరఫరాలో ఆటంకాలు ఎదుర్కొంటున్నామని గుర్తుచేశారు. ఇలాంటి సమస్యలను అధిగమించేందుకు ఇంధన రంగంలో స్వయం సమృద్ధి మిగతా 2లో..

## తమిళనాడు ఘటన
# తరహాలో కేరళలో ఘటన

బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు

త్రిస్సూర్ బాణసంచా పరిశ్రమ పేలుడు ఘటన

13కు చేరిన మృతుల సంఖ్య

40 మందికి గాయాలు



**తిరువనంతపురం,ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):** తమిళనాడు విరుదునగర్‌లోని బాణసంచాలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాద ఘటన మరువక ముందే.. కేరళలో మరో విషాదం నెలకొంది. త్రిస్సూర్‌లోని ఓ బాణసంచా ఉత్పత్తి కేంద్రంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మృతిచెందారు. మరో 40 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరిలో 8 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. త్రిస్సూర్ తిరువంబడిలోని ఓ బాణసంచా తయారీ యూనిట్లో ఈ సంఘటన జరిగింది. ఈనెల 24న జరగాల్సిన నమూనా బాణసంచా కోసం ఆ కేంద్రంలో సామగ్రిని ఉత్పత్తి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో ఆ శబ్దం సుమారు కొన్ని కిలోమీటర్ల మేర మిగతా 2లో..

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721

# వివోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

- మహిళల సాధికారతకు ముందడుగు
- 374 మంది సంఘ సహాయకులకు ఆధునిక స్మార్ట్ ఫోన్ల పంపిణీ
- అర్హులకు ఆర్థిక సహాయ చెక్కుల అందజేత
- మహిళల ఆర్థిక స్థిరత్వానికి ప్రభుత్వం కట్టుబాటు







**జీలుగుమిల్లి, ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ) :**
పోలవరం నియోజకవర్గంలో మహిళల ఆర్థిక స్వావలంబన, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ బర్రింకలపాడులో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ సహాయకులకు ఆధునిక స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. కార్యక్రమానికి మహిళలు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలకగా ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. మహిళా సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను వెల్లడించి పరిష్కారానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ మహిళల సాధికారతకు సంఘాలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సంఘ సహాయకుల పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. వారి సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక సదుపాయాలు అందించడం అవసరమని వివరించారు. స్మార్ట్ ఫోన్ల వినియోగంతో సమాచార మార్పిడి వేగవంతమై పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్థిరత్వం రాష్ట్ర అభివృద్ధికి బలమైన ఆధారమని పేర్కొన్నారు. సంఘ సహాయకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ వ్యయంతో ఆరోగ్య భద్రత కల్పించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల వారికి భవిష్యత్తులో ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నిజమైన అర్హులకు చేరేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారితో మమేకమయ్యారు. ఈ సహాయం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, అడపా నాగరాజు, మెట్ట బుచ్చిరాజు, ములిసేట్టి యుగంధర్, తోట రవి, గుణపర్తి చిన్ని, టిడిపి మండల అధ్యక్షులు సుంకపల్లి సాయి, గ్రీనరీ ఒ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, కూటమి నాయకులు కొనతాల ప్రసాద్, దుగ్గిన శ్రీనివాస్, మాదేపల్లి శ్రీనివాస్, తమ్మన సాంబ, ఉండవల్లి కిరణ్, ఏపీ డి రాజబాబు, వెలుగు ఏపీఎంలు పద్మావతి, శ్రీనివాస్, ఝాన్సీ, జేమ్స్, నరసింహారావు, భానుమతి తదితరులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**రంపచోడవరం డివిజన్ ప్రజా ప్రతిభ ఏప్రిల్ 21**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి అనారోగ్య భారినపడి శస్త్ర చికిత్స జరిగిందనే వార్త విని హృదయం కలచివేసింది. ప్రజలకోసం అయన నిరంతరం సేవలు అందిస్తూ ప్రతీ ఒక్క పేదవాడికి మంచి జరగాలని, రాష్టానికి మేలు జరగాలని కోరుకునే మహానుభావుడు అని త్వరగా కోలుకుని మళ్ళీ అదే ధైర్యంతో, అదే నిబద్ధతతో ప్రజల మధ్యకు వచ్చి సేవలందించాలని స్థానిక మండల హెడ్ క్వాటర్లో ఉన్న శ్రీ రాములవారి గుడి మరియు నాగమ్మ తల్లి గుడి దగ్గర ప్రతేక పూజలు జనసేన పార్టీ మండల అధ్యక్షులు రావడి పుష్పరాజ్ జరిపించారు. అంతేకాకుండా పవన్ కళ్యాణ్ వీర అభిమానిగా తన ఆరోగ్యం దేశప్రజలకు ఎంతో విలువైనదని మరియు మీ సేవలు దేశ నలుమూలలలో ఉన్న గ్రామాల అభివృద్ధికి అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## కళాశాలలో సెల్లఫోన్లు మాయం

- నంద్యాల పి.యస్.సిడకె.వి.యస్.సి ప్రభుత్వ కళాశాలలో మాయమైన విద్యార్థిని విద్యార్థుల 15 మొబైల్ ఫోన్లు






**నంద్యాల, ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ )**
నంద్యాల పట్టణంలోని ప్రముఖ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పి.యస్.సిడకె.వి.యస్.సి కళాశాల నందు డిగ్రీ రెండవ సంవత్సరం పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రాం(ఎగ్జామ్స్ సెంటర్)లో విద్యార్థుల మొబైల్ ఫోన్లు అనుమతి లేనందున అందరూ ఒకే కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కావడంతో తమ15 మొబైల్ ఫోన్లు ఒక స్కూటీ డిక్కీలో పెట్టి మూడు గంటలు పరీక్షలు రాసి వచ్చి చూడగా 15 మొబైలు కనిపించకపోవడంతో మొదట పరీక్ష కేంద్రంలో ఫిర్యాదు చేయగా కళాశాల నిర్వాహకులు మాకు ఎలాంటి సంబంధం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు విద్యార్థినీ విద్యార్థులు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన సిఐ ఫిర్యాదును స్వీకరించి తప్పనిసరిగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పియస్సిడకెవియస్సి కళాశాల (పరీక్షల కేంద్రంలో) సీసీ కెమెరాలు ఉండి కూడా మొబైల్ ఫోన్లు దొంగిలించడం ఆశ్చర్యానికి గురి చేసింది. విద్యార్థినీ విద్యార్థులు తమ ఫోన్లో దొంగలించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విద్యార్థిని విద్యార్థులు మూడవ పట్టణ పోలీసులను కోరారు.

# హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ మానవత్వం

- చిన్నారి వైద్యా నికి పెద్దపేట
- 'హెల్పింగ్ హ్యాండ్ సోసైటీ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా చెక్కు పంపిణీ



**నంద్యాల, ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ )**
నంద్యాల జిల్లాకు చెందిన హోంగార్డు కుమారుడి వైద్య ఖర్చుల నిమిత్తం 'హెల్పింగ్ హ్యాండ్ సోసైటీ' మానవత్వాన్ని చాటుకుంది. నంద్యాల అగ్నిమాపక కేంద్రం లో హోంగార్డుగా పని చేస్తున్న నాగేంద్రుడు కుమారుడు ఉమేష్ గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. బాలుడికి పేస్ మేకర్ అమర్చాలని, అందుకు సుమారు 3 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత పెద్ద మొత్తాన్ని భరించే శక్తి లేక నాగేంద్రుడు ఆందోళన చెందుతుండగా, హెల్పింగ్ హ్యాండ్ సోసైటీ అధ్యక్షుడు సద్దల చంద్రశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే ఎస్ డి ఆర్ ,ఆకాంక్ష కాలేజీ యాజమాన్యాల సహకారంతో నిధులు సేకరించి బాలుడి వైద్యానికి అవసరమైన ఆర్థిక సాయాన్ని అందజేశారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎ స్ చేతుల మీదుగా సోమవారం ఈ చెక్కును హోంగార్డు కుటుంబానికి అందజేయడం జరిగింది. ఆపత్కాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న సొసైటీ కి, విద్యా సంస్థల నిర్వాహకులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో మురళీకృష్ణంరాజు విస్తృత పర్యటన





**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**
ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ సీపీ నాయకుడు, నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు విస్తృతంగా పర్యటిస్తూ సామాజిక, కుటుంబ, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకోవడం, శుభకార్యాల్లో పాల్గొనడం, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా ప్రజల ఆదరణ పొందుతున్నారు. పర్యటనలో భాగంగా ముందుగా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వైస్ సర్పంచ్ బొల్లు సీతారామరాజు (చిట్టిబాబు) కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనను ఆహ్వానించి సత్కరించారు. అనంతరం పోతులూరు గ్రామంలో చెక్కపల్లి నాగేశ్వరరావు సోదరుడు రామకృష్ణ కుమార్తె రేష్మ సత్యదుర్గ అపర్ణ ఒణీ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలను పరామర్శించారు. పక్షవాతం కారణంగా ఇబ్బందులు పడుతున్న చిన్నారి అప్పారావును కలసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న మాది దేవుడిని పరామర్శించి మరో రూ. 5,000 సహాయం అందజేసి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో పోతులూరు సర్పంచ్ బోండి రాంబాబు, శెట్టి సత్యనారాయణ, కోలా అప్పారావు, ఎంపీటీసీ ముప్పిడి ఏసుబాబు, పంచాది రామ్మూర్తి (చంటిబాబు), తలారి రాజుబాబు, రేఖ కృష్ణ, నాగులపల్లి వీరబాబు, మాకవరపు రాజబాబు, రేఖ బాబురావు, చెక్కపల్లి బాబ్జి, టేకి రాజుబాబు, పోటూరి శ్రీను, చిన్నం ముసిలి, మాది నూకరాజు, సీకోలు ప్రసాద్, మాది సూర్యకుమార్, మాది రాంబాబు, బోండి కృష్ణ, బోండి సుమంత్, పలివెల రామ్మోహన్,మాది నాగేశ్వరరావు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు. మురళీకృష్ణంరాజు పర్యటనతో గ్రామాల్లో చైతన్యం నెలకొనగా ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, శుభకార్యాల్లో పాల్గొంటూ,కష్టకాలంలో అండగా నిలుస్తున్న నాయకుడిగా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుచుకుంటున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

**గోకవరం ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ న్యూస్)**



తూర్పుగోదావరి జిల్లా నామవరం సాటిలైట్ సిటీలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి విగ్రహం ప్రతిష్ట వ ం హో త ్ స వ కార్యక్రమంలోవిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారుతొలిత ఆయనకు ఆలయ కమిటీ నాయకులు, గ్రామస్తులు మహిళలు హారతులు పట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారుఅలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన హోమాలను దర్శించుకున్నారు. హిందూ ధర్మ, భారతదేశ గొప్పతనం గురించి ప్రజలకు వివరించారుఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు, కమిటీ సభ్యులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ

**గోకవరం ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ న్యూస్)**
విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలోసుమారుగా రెండేళ్లు నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ప్రతి మంగళవారం పాలు, పండ్లు, రొట్టెలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారుఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వైద్య సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారుఈ కార్యక్రమంలో మంగ రౌత్ పద్దరాజు, సూర్య ప్రకాష్, వీరబాబు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# ఎర్రమట్టి తరలిస్తూ గిరిజన చట్టాలు ఉల్లంఘిస్తే సహించేదిలేదు

## - మట్టి మాఫియా..గిరిజన చట్టాలు ఉల్లంఘిస్తే సహించేదిలేదు...

## - మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూ.గో. జిల్లా అధ్యక్షుడు బత్తిన

**దేవీపట్నం ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ న్యూస్)**

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ మట్టి మాఫియా కొనసాగిస్తే సహించేది లేదని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ హెచ్చరించారు.పోలవరం జిల్లా రంప చోడవరం డివిజన్ దేవీపట్నం మండలం లోని ఎర్రమట్టి దందాకు రాజకీయ దళారులు తెర లేపడానికి మంతనాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఇది పూర్తిగా గిరిజన హక్కులకు ఉన్నంగానే కలిగిస్తుందని, గిరిజన చట్టాలను ఉల్లంఘించి మట్టి మాఫియాని కొనసాగిస్తే సహించేది లేదని మానవ హక్కుల ఫౌండేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ హెచ్చరించారు.దేవీపట్నం మండలం వేదికగా అక్రమ తవ్వకాలకు తెరలేపుతూ, నిబంధనలను తుంగలో తొక్కి మైదాన ప్రాంతాలకు మట్టిని తరలించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు కీలక వ్యక్తులుగా వ్యవహరిస్తూ వారి కనుసన్నల్లో ఈ దందా నడుస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని.దీనిపై జిల్లా యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేయాలని అలాగే 1/70 యాక్ట్ తుంగలోకి తొక్కి కొంతమంది అమాయకులు గిరిజనులను అడ్డుపెట్టుకుని



గిరిజన హక్కులను కాలరాస్తున్నారని దీనిపై రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు మరియు విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ అధికారులను కోరారు.

## ప్రకృతి వ్యవసాయం దీర్ఘకాలిక లాభాలు కోసం వివరించన - ఏడిఏ శ్రీనివాసరావు




**గోకవరం ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ మోడల్ మండలంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ సిబ్బందికి మండల స్థాయిలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం, సహజ వ్యవసాయం గురించి వ్యత్యాసం గూర్చి వివరించారు. యూరియా డి ఏ పి పొటాష్ ఎరువులలో పోషకాలు శాతం తక్కువ ఉంటుందని అదే పిఎండిఎస్ విత్తనాలు వేయడం వలన భూమికి అన్ని రకాల ముఖ్య స్థూల సూక్ష్మ పోషకాలాన్ని సమపాళ్లలో అందుతాయని తర్వాత వేసుకునే పంటకు ఎరువులు పురుగు మందులు వాడకం తగ్గుతుందని అలాగే కలుపు నివారణ పశుగ్రాసంగా ఉపయోగపడుతుందని అందరూ కూడా ఈ పిఎండిఎస్ విత్తనాలు వేసుకోవాలని ముఖ్యంగా చిన్న సన్న కారు రైతులు మరియు కౌలు రైతులు తప్పనిసరిగా తమ పొలాలలో నవధాన్యాలు విత్తనాలు వేసుకోవాలని ప్రతి రైతు కూడా నవధాన్యాలు కిట్లు వేసుకునే విధంగా ఆర్ఎస్కే సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించాలని మాట్లాడారు. సార్ అతని పేరేంటి అండి గండేపల్లి వెంకట్రావు గారి సెనగ ఫీల్డ్ లో ఆరు రకాల అంతర పంటలు పరిశీలించడం జరిగింది మరియు విత్తన గుళికలు డెమో చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాజేశ్వరి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఎమ్టి యల్ బస వన్నగౌడ్, వి ఏ ఏ లు, ఎఫ్ ఎమ్టి లు, ఐసిఆర్పి లు, ఐదుగురు ప్రకృతి వ్యవసాయం చేసే రైతు లు ఐదుగురు కెమికల్ వ్యవసాయం చేసే రైతులు బిఆర్సి ఓనర్స్ పాల్గొన్నారు రైతులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ధాన్యం వితరణ

## - ఉపాధ్యాయుడు పాడి కృష్ణ సేవలకు ప్రశంసలు

**గూడెం కొత్త వీధి/ చింతపల్లి ఏప్రిల్ 21: ప్రజా ప్రతిభ**

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కష్టాలను అర్థం చేసుకుని వారికి సహాయం చేయడం ద్వారా ఉపాధ్యాయుడు పాడి కృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారు. పంటలు విఫలమై జీవనోపాధి కష్టంగా మారిన కుటుంబాలను గుర్తించి, వారికి ధాన్యం బస్తాలను పంపిణీ చేయడం ద్వారా ఆయన మనసున్న మనిషిగా నిలిచారు.ఒక కుటుంబంలో ఎక్కువ మంది పిల్లలు ఉండి, ఆ సంవత్సరం పంటలు పండక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన కృష్ణ, కొన్ని గ్రామాల్లోని అలాంటి నిరుపేద కుటుంబాలను గుర్తించారు. వారికి రెండు కుటుంబాలకు ఒక ధాన్యం బస్తా చొప్పున పంపిణీ చేశారు. ఈ ధాన్యం బస్తాలు ఆయన సొంతంగా పండించిన నెల్లూరు సన్నాల బియ్యంతో అందించటం విశేషం.సేవా భావం ఆయనలో నాటుకుపోయిన లక్షణంగా కనిపిస్తోంది. ప్రతి సంవత్సరం పండగల సందర్భంలో అవసరమైన వారికి బట్టలు పంపిణీ చేయడం ఆయనకు ఆనవాయితీ. ఇంట్లో పండే ప్రతి పంటలో కొంత భాగాన్ని నిరుపేదలకు దానం చేయడం అలవాటుగా మార్చుకున్నారు. అదనంగా, ఆడించిన పొలం ద్వారా వచ్చిన బియ్యాన్ని కూడా పంచిపెడుతూ సహాయహస్తం చాచి నిలుస్తున్నారు.యువతపై కూడా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు, యువత ఆటలు ఆడుకునేందుకు అవసరమైన ఆట వస్తువులను అందజేస్తూ వారిలో ఉత్సాహాన్ని పెంచుతున్నారు. అంతేకాకుండా, తన సంపాదనలో కొంత భాగాన్ని నిరుపేదలకు ఆర్థిక సహాయంగా కేటాయిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు.పాడి కృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన సేవలను పలువురు అభినందిస్తూ, మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.



## ఆధ్యాత్మిక భావనతోనే మానసిక ప్రశాంతత

### - సినీ నటుడు మహర్షి రమణకుఘన సత్కారం



**గూడెం కొత్తవీధి ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ**

ఆధ్యాత్మిక భావజాలంతోనే సామాజిక అభివృద్ధిని కూడా సాధించ వచ్చునని కాకినాడ జిల్లా కోటనందూరుకి చెందిన సినీ, టీవీ నటుడు మహర్షి రమణ అన్నారు.. ఆయనను మండలంలోని గూడెం కాలనీకి చెందిన నాగదేవత సేవా కమిటీ సభ్యులు మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ప్రకృతి సమతుల్యతను కాపాడటం అందరి బాధ్యతగా భావించి ముందుకి వెళ్లాలని, ఏజెన్సీ గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గిరినుజల్లో చైతన్యం తీసుకొస్తున్న నాగదేవతా సేవా సంఘం సేవలను ఆయన కొనియాడారు..మండల అభివృద్ధి అధికారి రమణబాబు, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘ ప్రతినిధి రీమల నాగరాజు, దుమంతి సత్యనారాయణ,అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్యామలా వరలక్ష్మి, కోటనందూరు మండల ఐక్య ఉపాధ్యాయ పరిషత్( ఖుఖీ) అధ్యక్షులు దాడి గోవిందరావు, శ్రీ అల్లూరి సీతారామ రాజు సేవా కమిటీ అధ్యక్షుడు లక్కాకుల బాబ్జి,రీమల కుమారి, పరమేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జికేవీధి మండలంలో ఈదురుగాలుల వర్ష బీభత్సం

**గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారాముల జిల్లా జీకేవీధి మండలంలో ఈదురుగాల వర్షం బీభత్సం సృష్టించింది. మంగళవారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండి ఒక్కసారిగా వాతావరణం మారి మబ్బులు కమ్ముకుని వర్షం ప్రారంభమైంది. ఈదురు గాలులు తో సుమారు రెండు గంటలపాటు వర్షం కురిసింది. రింతాడ, పెదవలస, సంకాడ ప్రాంతాల్లో తెరపి లేకుండా కుండపోతగా వర్షం కురిసింది. ఈ వర్షానికి సంకట సమీపంలోని జాతీయ రహదారిపై చెట్టు నేల కూలింది. దీంతో ఈ మార్గంలో సుమారు గంటపాటు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. పెదవలస మద్దెల వీధి సమీపంలో రహదారిపై చెట్టు పడడంతో లక్కవరపుపేట, దేవరపల్లి, పెదవలస మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రహదారులు పై నీరు ప్రవహించడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ అకాల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ని కలిసిన కన్వీనర్ సమర్ది గోపాల్ రావు







**అరకులోయ, ఏప్రిల్ 21 ( ప్రజా ప్రతిభ):**

అరకు లోయలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ టి. మల్లీశ్వరరావుని, ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మండల కన్వీనర్ సమర్ధి గోపాల్ రావు నాయకత్వంలో జేఏసీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా జేఏసీ తరఫున ఆయనకు పుష్పగుచ్ఛాలు సమర్పించి, దుస్సాలువతో సన్మానించి, కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ 5వ షెడ్యూల్ పరిధిలో ఉన్న గిరిజన ప్రాంతాలలో ప్రజలకు రాజ్యాంగ పరమైన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు జేఏసీ తరఫున సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు పోలీస్ శాఖ నుండి సంపూర్ణ సహకారం అందించాలని సబ్ ఇన్స్పెక్టర్ ని కోరారు. అలాగే యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా, మంచి మార్గంలో నడిచేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ టి. మల్లీశ్వరరావు స్పందిస్తూ గిరిజన ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని, చట్టాలపై అవగాహన కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు పాత్రను సమర్థంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జేఏసీ మండల కో-కన్వీనర్లు కిల్లో ఆనంద్, కిలో బుద్దు, వంతల కామేశ్వరరావు, బురిడీ ఉపేంద్ర, మాజీ సర్పంచ్ చిన్నలబుడు పంచాయితీ బురిడీ జానీ బాబు, కిండంగి కోములు, కొర్ర దేవా మరియు ఇతర జేఏసీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రాంతంలో ఉపాధి కూలీలకు ముఖ హాజరు రద్దు చేయాలి

### - రోజు కూలి 600 ఇవ్వాలి

### - ఆదివాసీ గిరిజన సంఘం

### జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్



**అరకులోయ, ఏప్రిల్ 21 ( ప్రజా ప్రతిభ):**

కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇటీవల కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని సవరణచేసి ఆదివాసీల,ఇతరపేద కూలీల పొట్టలు కొట్టే విధంగా మార్పులు చేసిందని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకువేలి సరభగుడ ఉపాధి కూలీలతో కలిసి పని ప్రదేశంలో నిరసన తెలిపారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కె జగనాథం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సవరణతో ఆదివాసీ ప్రాంతాల్లో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని ముఖహాజరు సక్రమంగా నమోదు కావడంలేదని ఆదివాసీ అన్ని ప్రాంతంల్లో సిగ్నల్ సక్రమంగా లేకపోవడంతో కూలీలు చేసిన పనులకు కూలీ డబ్బులు సక్రమంగా అందదని తక్షణమే ముఖ హాజరు రద్దు చేయాలని వీబీజీ రామ్ జి పథకం పేరు మారుమార్పుతో గతంలో కేంద్రం ఇచ్చే వాటా 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించడం వలన రాష్ట్రాలపై భారం పడుతుందని దీంతో రాష్ట్రాలు ఉపాధి కూలీలు పనులు కల్పించడంలో బకాయి కూలీలు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరగనుందని దీంతో ఉపాధి కూలీలు పనికి దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఉపాధి చట్టాన్ని ఎత్తివేసేందుకే కేంద్రంలో ఉన్న బిజెపి ఈ కుట్ర చేసిందని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలో కొనసాగించాలని ఉపాధి కూలీలకు రోజుకూలీ 600 పెంచాలని పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు కార్యక్రమాలు చేపడతామని కేంద్, రాష్ట్ర ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఉపాధి కూలీలు ప్రసాద్, ఆనంద్, దొర, రామన్న, కమల, చంప, అప్పలమ్మ, సహదేవ్, కార్తీక్, పరశురాం, శివశంకర్, ప్రమీల, దానిమ్మ, కాంతమ్మ, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నూకలమ్మ తల్లి అకౌంట్‌కు క్యూఆర్ కోడ్ అందజేత

### - బ్యాంకు మేనేజర్ కమలాకర్ చేతుల మీదగా క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ




**పరవాడ ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**

పరవాడ నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధి కొరకు భక్తులు తమ విరాళాలను సులభంగా అందించేందుకు వీలుగా ఆలయ ప్రాంగణంలో క్యూఆర్ కోడ్ స్కానర్లను ఏర్పాటు చేశారు.సోమవారం బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర పరవాడ శాఖ మేనేజర్ కమలాకర్ రావు ఈ క్యూఆర్ కోడ్ బోర్డులను ఆలయ కమిటీ ప్రతినిధులు కు అందజేసి అనంతరం బ్యాంక్ మేనేజర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల ద్వారా ఆలయ అభివృద్ధి నిధుల్లో పారదర్శకత పెరుగుతుందని భక్తులు గూగుల్ పే ఫోన్ పే వంటి యాప్స్ ద్వారా నేరుగా ఆలయ ఖాతాకే విరాళాలు పంపవచ్చని తెలిపారు.?గ్రామంలోని ఇతర దేవాలయాల కమిటీలు కూడా ఇలాంటి డిజిటల్ సదుపాయం పొందాలనుకుంటే తమ బ్యాంకును సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి గొరు పూటి వెంకటరావు ఆలయ కమిటీ సెక్రటరీ గొరుపూటి అయ్యాబాబు ఆలయ కమిటీ వైస్ ప్రెసి డెంట్ చుక్క కనకరాజు మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చినఅక్కు నాయుడు కమిటీ సభ్యులు అనిమిరెడ్డి శ్రీను బండారు సన్యాసినాయుడు చుక్క శివరెడ్డి హరీష్ తదితరులు పాలొ న్నారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

## ఘనంగా శకుంతల దేవి వర్ధంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా విచ్చేసిన**

**కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు**



**అరకులోయ, ఏప్రిల్ 21 ( ప్రజా ప్రతిభ ):**

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో "డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్" ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతి రావు "శ్రీమతి శకుంతలా దేవి చిత్రపటానికి పూలమాలతో సత్కరించి జ్యోతి వెలిగించి ఆమె వర్ధంతి" ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి.చలపతి రావు మాట్లాడుతూ శకుంతలా దేవి 1929 నవంబర్ 4న భారతదేశంలోని బెంగళూరులో జన్మించారని 2013 ఏప్రిల్ 21వ తేదీన మరణించడం జరిగిందని విద్యార్థులకు తెలియజేస్తూ, చిన్న వయసులోనే ఆమె అసాధారణమైన గణిత ప్రతిభను కనిపించిందని కేవలం మూడు సంవత్సరాల వయసులోనే సంఖ్యలతో అద్భుతంగా ఆడుకోవడం ప్రారంభించారని, ఆమె ప్రతిభను ప్రపంచం గుర్తించి 1982లో గిన్నిస్ వర్డ్ రికార్డ్స్ లో ఆమె పేరు నమోదయిందని మరియు మరెన్నో విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు కోడా.ప్రసాదరావు మాట్లాడుతూ శకుంతలా దేవి ఎలాంటి కాలిక్యులేటర్ లేకుండా చాలా పెద్ద సంఖ్యల లెక్కలను తక్షణమే చెప్పగలిగేది అని, రెండు 13 అంకెల సంఖ్యలను కేవలం 28 సెకన్లలో గుణించడం ద్వారా రికార్డు సాధించారని. అందుకే ఆమెను "హ్యూమన్ కంప్యూటర్ " అని పిలుస్తారని ఆమె జీవితం మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందని కృషి, ఆసక్తి మరియు పట్టుదల ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకురాలు బత్తిరి విద్యరాణి మాట్లాడుతూ శకుంతలాదేవి కేవలం గణిత శాస్త్రవేత్త మాత్రమే కాదు, మంచి రచయిత్రి కూడా అని, గణితం మీద పలు పుస్తకాలు రచించారని అవి విద్యార్థులకు గణితాన్ని సులభంగా అర్థమయ్యేలా చేస్తాయని. ఆమె రచనలు పిల్లలలో గణితం పట్ల ఆసక్తిని పెంచుతాయని చెప్తూ, శకుంతలాదేవి గారి ప్రతిభను మనం ఆదర్శంగా తీసుకొని, మన జీవితాల్లో మనం కూడా ముందుకు సాగాలని,గణితం కష్టమని భావించే విద్యార్థులకు ఆమె ఒక ప్రేరణగా నిలవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు ఎన్.ఎస్.ఎస్.పి.ఓ కె.బాలరాజు డాక్టర్ కే.స్వర్ణలత, డాక్టర్ మురళీకృష్ణ, ఎస్.లాలీ, ఎం.రోజా రాణి, ఎస్.అన్నపూర్ణ, డీ.కే.వి.ఎస్.ప్రణీత, పీ.శోభన్, ఎన్.శ్రావణి, పిడి ఎల్.జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గిరిజన ప్రాంతాలకు వర్తించే

## 1/70 చట్టం భూ బదలింపు నిషేధ చట్టంను

**పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ రెవెన్యూ శాఖ అధికారుల**

**సహకారంతో కొనసాగుతుంది**



**అతకులోయ, ఏప్రిల్ 21 ( ప్రజా ప్రతిభ):**

అరకు వేలి మండల కేంద్రంలో నివసిస్తున్న వర్తక సంఘం అధ్యక్షులు కాపుగంటి కృష్ణరావు కాపుగంటి నారాయణ ఇప్పటికే అరకు వేలి ప్రధాన కేంద్రంలో సుమారుగా నాలుగు భవనాలు కలిగి ఉన్నారు. అయినప్పటికీ, 2024-25 సంవత్సరంలో కొత్తగా సుమారు 10 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, తహసీల్దార్ కార్యాలయానికి కేవలం 20 అడుగుల దూరంలో భారీ భవనం నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ రామారావు దొర ఆధ్వర్యంలో మరియు అరకు వేలి మండల ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ ) కన్వీనర్ టీం నాయకత్వంలో వేలాది మంది ఆదివాసీ ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి, ఆ నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేయడం జరిగింది. ఈ ఘటనకు దాదాపు ఒక సంవత్సరం గడిచిన తరువాత, 12-04-2026 (ఆదివారం) నాడు అదే భవన నిర్మాణాన్ని కాపుగంటి కృష్ణరావు మళ్లీ ప్రారంభించారు. ఈ విషయాన్ని గమనించిన అరకు వేలి మండల జేఏసీ కన్వీనర్ సమర్ధి గోపాలరావు వెంటనే స్పందించి, నిర్మాణాన్ని ఆపించారు. ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఏమిటంటే, గిరిజన ప్రాంతాలకు వర్తించే 1/70 చట్టం భూమి బదలింపు నిషేధ చట్టం ను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, రెవెన్యూ శాఖ అధికారుల సహకారంతో ఈ నిర్మాణం మళ్లీ కొనసాగించడం జరుగుతోంది. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు కల్పించబడినప్పటికీ, ఆ హక్కులను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే గిరిజనేతరులకు సహకరించడం ఎంతవరకు సమంజసం అని ఆదివాసీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి ఎదురుగా జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాన్ని అధికారులు చూసి కూడా చూడనట్టు వ్యవహరించడం తీవ్రంగా ఖండనీయమని తెలిపారు. ఆదివాసీల హక్కులను రక్షించాల్సిన అధికారులే గిరిజనేతరుల పక్షాన పనిచేయడం సరైంది కాదని, వెంటనే ఈ అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ ) మరియు స్థానిక ఆదివాసీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ మోదకొండమ్మ అమ్మవారి

# రాష్ట్ర పండుగను ఘనంగా నిర్వహించాలి

- ఉత్సవ, కమిటీ ఆలయ కమిటీ సభ్యులతో సమీక్ష
- ఉత్సవ కమిటీ అధ్యక్షురాలుగా గిడ్డి ఈశ్వరిని ఎన్నిక
- గిడ్డి ఈశ్వరి రూ.ఒక లక్ష విరాళం
- జిల్లా కలెక్టర్ రూ. 50 వేలు, జాయింట్ కలెక్టర్ రూ.10 వేలు విరాళం
- జిల్లా కలెక్టర్ నిషాంతి. టి







**ఏ ఎస్ ఆర్ జిల్లా బ్యూరో (?పాడేరు), ఏప్రిల్ : 21, ప్రజా ప్రతిభ**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఉత్సవ, ఆలయ కమిటీ, వార్తక, ఉద్యోగ, ప్రజా సంఘ సభ్యులతో ఏర్పాట్లు పై సమీక్షా సామాన్యయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ నిషాంతి. టి ?మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మవారి ఆలయ కమిటీ మరియు ఉత్సవ కమిటీ సభ్యులతో రెండవ ఉత్సవ ఏర్పాట్ల కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు కీలక అంశాలను చర్చించారు. పాడేరు శ్రీ మోదకొండ అమ్మవారి పండుగను ?రాష్ట్ర పండుగగా నిర్వహించినున్నందున, అమ్మవారి పండుగను ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయి వేడుకలకు అనుగుణంగా ఘనంగా ఉత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను, కమిటీ సభ్యులను కోరారు. ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లకై పది లక్షల రూపాయలు విడుదల చేసిందని, ఏర్పాట్లకి సంబంధించిన శాఖలకు విడుదల చేసామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు కలెక్టర్ తెలియజేశారు. ఉత్సవాల పర్యవేక్షణ కోసం ఈ సమావేశంలో నూతనశీగా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఉత్సవ కమిటీ అధ్యక్షురాలుగా సభ్యులందరూ కలిసి మాజీ ఏం ఎల్ ఏ గిడ్డి ఈశ్వరిని ఆలయ, ఉత్సవ కమిటీ సమావేశంలో పాల్గొన్న వార్తక, వాణిజ్య, ఉద్యోగ సంఘాలు పాల్గోని జిల్లా కలెక్టర్ సమీక్షము సభ్యులందరు ఆకగ్రీవంగా ఎన్నుకొని అమోదించారు. అనంతరం ఉత్సవ కమిటి సభ్యురాలు మాట్లాడుతూ ప్రతికమిటీ సభ్యుడు, అధికారులు, ఉద్యోగస్తులు,వివిధ సంఘాల, మార్కెట్ వర్తక సంఘాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, మీరంతా బాధ్యతాయుతంగా పనిచేసి ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని గిడ్డి ఈశ్వరి కోరారు.?భక్తులకు సౌకర్యాలకు సంబందించి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం తాగునీరు, క్యూ లైన్లు, ప్రసాదం మరియు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు.? వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి పండుగను సక్రమంగా, సజావుగా,ప్రశాంతంగా, వైభవంగా నిర్వహించాలని కోరారు. ఉత్సవ కమిటీతో ఏర్పాట్లపై నిర్లక్ష్యం లేకుండా అధికారులు,కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులకు అమ్మవారి అలంకరణతో పాటు, బైటనుండి వచ్చిన భర్తలకు ప్రసాదాలు పంపిణీ,క్యూ లైన్ ఏర్పాటు, వి వి ఐ పి లకుఅమ్మవారి దర్శనం, ఫోటో కాల్ ఏర్పాట్లు భక్తులకు ఇబ్బందులు వి ఐ పి లకు దర్శన ఏర్పాటు సక్రమంగా చూసుకోవాలని కోరారు. సమావేశం అనంతరం సభ్యులతో కలిసి పండగ పోస్టున్న విడుదల చేసిన జిల్లా కలెక్టర్. ఈ పండగ నిర్వహణ కొరకు జిల్లా కలెక్టర్ రూ.50 వేలు, జిల్లా జాయింట్ కలెక్టర్ రూ. 10 వేలు గాను, ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు గిడ్డి ఈశ్వరి ఒక లక్ష రూపాయలు గా విరాళాలు ప్రకటించారు. సమావేశం అయినా వెంటనే కమిటీ అధ్యక్షులు, సభ్యులకు ప్రకటించిన విరాళము సొమ్మును అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, డిఆర్ఓ(ఎఫ్ ఏ సి )ఏం వి ఎస్ లోకేశ్వరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు, నూతనంగా ఎన్నికైన ఉత్సవ కమిటీ సభ్యురాలు గిడ్డి ఈశ్వరి , జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు,ట్రై కార్ చైర్మన్ కృష్ణ రావు,పిఏ సి ఎస్ చైర్మన్ రమణ,ఇతర ప్రజా పతినిధులు,లోకల్ వాణిజ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డు తరలింపు

# వరకు పోరాటం ఆగదు

**- కలెక్టరేట్ ముట్టడించిన జనసేన**

**- రాజన్న కాలనీ ప్రజల ఆరోగ్యంపై ముప్పు...**

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి**

**సమస్య తీసుకెళ్తామన్న జనసేన నేతలు**



**శృంగవరపుకోట, ఏప్రిల్ 21 (ప్రజాప్రతిభ - ఎం. రమణ):**

కొత్తవలస రాజన్న కాలనీలో ప్రజల ఆరోగ్యానికి శాపంగా మారిన డంపింగ్ యార్డును తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ నాయకులు కలెక్టరేట్ వద్ద భారీ ఆందోళన చేపట్టారు. జనసేన నాయకుడు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో వరుసగా మూడో సోమవారం ఈ నిరసన కొనసాగింది. రాజన్న కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు.

**కలెక్టర్ ఆదేశాలు అమలు కావట్లేదని ఆరోపణలు**

రాజన్న కాలనీ సమీపంలో చెత్తను వేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత మూడు వారాలుగా వరుసగా ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ రమాసుందర రెడ్డి చెత్త వేయకూడదని ఆదేశించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.

**అధికారులకు గట్టి హెచ్చరిక**

ఈ సందర్భంగా వబ్బిన సన్యాసి నాయుడు మాట్లాడుతూ,
"జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా లెక్కచేయకపోవడం సరైంది కాదు. స్థానిక ఎంపీడీఓ, తహసీల్దార్ నిర్లక్ష్యం వల్ల కాలనీ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు" అని మండిపడ్డారు.

**పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్య..**

"ఈ సమస్యను అవసరమైతే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తాం. రాజన్న కాలనీ ప్రజలకు న్యాయం జరిగే వరకు జనసేన తరపున పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.

**చెత్త తరలింపును అడ్డుకుంటామన్న హెచ్చరిక**

కలెక్టర్ ఆదేశాలు వెంటనే అమలు చేయకపోతే, కాలనీ వాసులతో కలిసి చెత్త తరలింపును ప్రత్యక్షంగా అడ్డుకుంటామని, దానికి సంబంధించిన పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాయకులు హెచ్చరించారు.పెద్ద ఎత్తున ప్రజల పాల్గొనంఈ ఆందోళనలో రాజన్న కాలనీ ప్రజలు, జనసేన పార్టీ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాంకీ యాజమాన్యం తవ్వకాలు చేస్తున్న

## చెరువులను వెంటనే మూసివేయాలి

**- గ్రీన్ బెల్టును అభివృద్ధి చేయాలి**

**- సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గని శెట్టి డిమాండ్**




**పరవాడ ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**

పరవాడమండలంలో పరవాడ ఫార్మసిటీ లో తాడి సమీపంలో ఏలేరు కాలువ ఆనుకొని విశాఖ ఫార్మా సిటీ లిమిటెడ్ రాంకీ యాజమాన్యం అక్రమంగా రసానికి వ్యర్థ జలాలను నిలవ చేయడానికి తవ్వకాలు చేస్తున్న చెరువును వెంటనే మూసివేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు మంగళవారం లంకెలపాలెం లో జరిగిన నిరసన కార్యక్రమంలో గని శెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గ్రీన్ బెల్ట్ ను తొలగించి అక్రమంగా చెరువుని నిర్మించి రసానికి వ్యర్థజాలాలను నిల్వ చేయాలని యాజమాన్య ప్రయత్నాలను అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దీనివల్ల లంకెలపాలెం తాడి సాలాపు వాని పాలెం గ్రామాలు పూర్తిగా కాలుష్యం కి గురి అవుతాయన్నారు భూగర్భ జలాలు ఇప్పటికే కాలుష్యాన్ని అన్నారు మరింత కాలుష్యం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు విశాఖపట్నం కి తాగునీటి అవసరాలు తీరుస్తున్న ఏలేరు కాలువ కాలుష్యాన్ని గురవుతుందని అన్నారు దీనివల్ల ప్రజలు అనారోగ్యాలకు జబ్బులకు గురవుతారని తెలిపారు వెంటనే తానం పక్కన తాడి పక్కనతవ్విన చెరువులను వెంటనే మూసివేసి గ్రీన్ బెల్ట్ నిర్మించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన చేస్తామని గని శెట్టి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బద్ధపు శ్రీనివాసరావు గుండి సూరప్పారావు తురిశాల నర్సింగరావు అప్పికొండ గణేష్ బొద్దపు మణికంఠ పచ్చి కూర వెంకటేష్ అప్పికొండ నాగేష్ గుంటపల్లి తిరునాథ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలకు చెక్.. కంభంలో కన్వెక్స్ మిర్రర్ ఏర్పాటు

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**
మార్కాపురం జిల్లా, రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా కంభం పోలీసుల చొరవ కనిపిస్తోంది. మండలంలోని కందులాపురం సెంటర్ వద్ద ప్రమాదాలకు కారణమవుతున్న, మూలమలుపుల వద్ద కన్వెక్స్ మిర్రర్ ఏర్పాటు చేసి వాహనదారులకు భద్రతా చర్యలను బలోపేతం చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచనల మేరకు మంగళవారం కంభం ఎస్సై శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు జరిగింది. గ్రామంలోని కీలక కూడళ్లలో దృశ్య పరిమితి తగ్గిపోవడం వల్ల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మూలమలుపుల వద్ద ముందుగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడం వల్ల ఢీకొనేవి పెరుగుతున్నాయని, కన్వెక్స్ మిర్రర్ ఏర్పాటు ద్వారా ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ అద్దాల ద్వారా వాహనదారులు దూరం నుంచే ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించే అవకాశం కలుగుతుందని, తద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించే వీలుందని చెప్పారు. ఇంకా వాహనదారులు వేగ పరిమితులను పాటిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, పోలీసులు సూచించిన నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని కోరారు. పాదచారులు కూడా రోడ్డు నియమాలను పాటించడం ద్వారా తమ భద్రతను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## త్రిపురాంతకం పట్టణంలో పంచాయతీ అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష





**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ).**
మార్కాపురం జిల్లా త్రిపురాంతకం పట్టణంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వర్ణ గ్రామ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై పంచాయతీ అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం, ముఖ్యంగా వేసవికాలంలో తాగునీటి సమస్యల నివారణపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు బాధ్యతతో పని చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి, పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల అవసరాలను గుర్తించి సమర్థవంతంగా స్పందించాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మే 1 నుంచి ఇళ్ల గణన ప్రారంభం

**- ఓట్ల మ్యాపింగ్ పూర్తి చేయకపోతే చర్యలు తప్పవు: డిఆర్వో చిన్న ఓబులేసు**



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**
జిల్లాలో మే 1 నుంచి ఇళ్ల గణన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు డిఆర్వో చిన్న ఓబులేసు వెల్లడించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో ఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి డిఆర్వో అధ్యక్షత వహించారు. జిల్లాలో ఇప్పటివరకు ఓట్ల మ్యాపింగ్ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు నియోజకవర్గంలో మ్యాపింగ్ పనులు వెనుకబడినట్లు గుర్తించి అధికారులను గట్టిగా హెచ్చరించారు. తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి మ్యాపింగ్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా ఒంగోలు నగరంలో ప్రతి ఇంటికి డోర్ నంబర్లు తప్పనిసరిగా వేయాలని సూచించారు. డోర్ నంబర్లు లేకపోతే రాబోయే ఎస్ఐఆర్ కార్యక్రమం, జనగణన కార్యక్రమాల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి వివరణ కోరే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. కొత్తగా ఓటర్ల జాబితాలో చేరే వారి ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయాలని సూచించారు. ఒంగోలు నియోజకవర్గంలోనే వేల సంఖ్యలో మృతుల పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి జిల్లా వ్యాప్తంగా కూడా ఉందని పేర్కొన్నారు. సమావేశంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, ఒంగోలు ఎంఆర్ఓ మధుసూదన్ పాల్గొన్నారు. రాజకీయ పార్టీల తరపున వైసీపీ, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, సీపీఎం ప్రతినిధులు హాజరయ్యారు.

## చల్లగాలి జోసెఫ్‌కు కేపీ నాగార్జున రెడ్డి నివాళులు



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ):**
మార్కాపురం జిల్లా,బేస్తవారిపేట పట్టణంలోని ఏబియం కాంపౌండ్ ప్రాంతానికి చెందిన,చల్లగాలి జోసెఫ్ ఆకస్మిక మరణం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ దుర్వార్త తెలిసిన వెంటనే వైఎస్సార్సీపి గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి అక్కడికి చేరుకుని పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మరణించిన జోసెఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జున రెడ్డి, వారి దుఃఖంలో భాగస్వామిగా నిలిచారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఈ కష్టకాలాన్ని అధిగమించాలన్నారు. జోసెఫ్ మృతితో ప్రాంతానికి తీరని లోటు ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జోసెఫ్‌కు నివాళులు అర్పించారు. ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

## వేతనాల కోసం మండుతున్న ఆగ్రహం

**మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన.**




**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ):**
మార్కాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం మరోసారి కార్మికుల ఆందోళనలకు వేదికైంది. ఇంజినీరింగ్ విభాగానికి చెందిన కార్మికులు తమకు రావాల్సిన వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో తమ గళాన్ని వినిపించారు. ప్రతినెలా కష్టపడి పని చేస్తున్నప్పటికీ, వేతనాలు సమయానికి అందకపోవడం వల్ల తమ కుటుంబాలు, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు వంటి అవసరాలను తీర్చుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అప్పులు చేసి రోజువారీ జీవనాన్ని కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొంతమంది కార్మికులు అప్పుల బారిన పడి వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పని చేసినందుకు సరైన సమయంలో వేతనం చెల్లించడం బాధ్యతగా తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వేతనాల జాప్యం కేవలం ఆలస్యం మాత్రమే కాకుండా కార్మికుల గౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పష్టమైన పరిష్కారం కనిపించకపోవడంతో చివరికి నిరసన మార్గాన్ని ఎంచుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు తమ డిమాండ్లను స్పష్టంగా వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే పూర్తిగా చెల్లించాలని, ఇకపై ప్రతినెలా నిర్ణీత తేదీల్లో వేతనాలు జమ అయ్యే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వేతనాల చెల్లింపులో పారదర్శకత ఉండాలని, జాప్యం జరగకుండా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. సమస్యలపై తక్షణ స్పందన లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. తమ కుటుంబాల భవిష్యత్తు కోసం ఈ పోరాటం కొనసాగుతుందని, న్యాయమైన హక్కులు సాధించే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. నిరసన సందర్భంగా కార్మికులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ కార్యాలయం పరిసరాలను మార్మోగించారు. ఈ పరిణామాలతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా అభిప్రాయపడ్డారు.

## కొత్తవలస క్యాంటీన్‌కు రూ.45 వేల విలువైన ప్లేట్లు, గ్లాసుల విరాళం

**శృంగవరపుకోట ఏప్రిల్ 21.( ప్రజా ప్రతిభ ఎం రమణ)**





కొత్తవలసలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌లో ప్లేట్లు, గ్లాసుల కొరత ఉందన్న విషయాన్ని తెలుసుకున్న ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వెంటనే స్పందించారు. పేదలకు భోజన సమయంలో ఎటువంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఆమె ప్రత్యేక చొరవ తీసుకుని వసతులను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తన వంతుగా 100 ప్లేట్లు, గ్లాసులను అందజేశారు. అలాగే, గులివిందాడకు చెందిన టీడీపీ నాయకులు గవర శివశంకర్ 150 ప్లేట్లు, గ్లాసులను విరాళంగా ఇచ్చారు. మొత్తం 250 సెట్ల ప్లేట్లు, గ్లాసుల విలువ సుమారు రూ.45 వేలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ వస్తువులను క్యాంటీన్‌కు అందజేసిన అనంతరం, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దంపతులు స్వయంగా క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు భోజనం వడ్డించారు. ప్రజలకు, ముఖ్యంగా పేదలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి, క్షేత్రస్థాయిలో కనీస అవసరాలను తీర్చడానికి కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, పి ఏ సి స్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, యూనిట్ ఇంచార్జ్ పప్పు అప్పలరాజు, తెలుగు యువత అధ్యక్షుడు కర్రి చంద్ర శేఖర్, గులివిందాడ టీడీపీ నాయకులు గవర శివ శంకర్, పట్రాన రాము, గవర ముత్యాల నాయుడు, శేఖర్, కొట్టాన విజయ్ కుమార్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వారకానగర్‌లో శ్రీకృష్ణ విద్యామందిర్ ఘన విజయం

**- 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో100% ఉత్తీర్ణత**



**విశాఖపట్నం ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**
ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణ విద్యామందిర్ పాఠశాల 2025--2026 విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విశిష్ట ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. నర్మదా ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్‌కు అనుబంధంగా నడుస్తున్న ఈ పాఠశాలలో మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. వారిలో 51 మంది జిల్లా స్థాయి ప్రతిభను కనబరచగా, మిగిలిన వారు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విద్యా భారతి అనుబంధ నాలుగు పాఠశాలల్లో 485 మార్కులు (97%) సాధించి శ్రీకృష్ణ విద్యామందిర్ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో 485 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన కుమారి వి. భరణిని జ్ఞాపికతో సత్కరించి ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన పలువురు విద్యార్థులు సమావేశంలో పాల్గొని తమ అనుభవాలను ఆనందంగా పంచుకున్నారు. విద్యార్థుల హర్షధ్వానాలతో పాఠశాలలో ఈ విజయోత్సవం పండగ వాతావరణాన్ని తలపించింది.

# కృష్ణా జలాల వినియోగంపై మే 4న మార్కాపురంలో విస్తృత సదస్సు

- రాయలసీమ ఎత్తిపోతల, వెలిగొండ ప్రాజెక్టులపై కీలక చర్చలు.
- గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు
- జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి





**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, కృష్ణా జలాల సముచిత వినియోగం వంటి కీలక అంశాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మే 4న మార్కాపురంలో విస్తృత స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. సాగునీటి అవసరాలు అత్యంత కీలకంగా మారిన ఈ సమయంలో, ప్రాంతీయ అభివృద్ధి, రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా ఈ సదస్సుకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. రాష్ట్ర స్థాయి నాయకులు, నిపుణులు, మేధావులు, రైతు సంఘాల ప్రతినిధులు, వివిధ నియోజకవర్గాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా పార్టీ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.మార్కాపురం పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు సదస్సు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అన్నా రాంబాబు మంగళవారం ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించి, ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. సభా ప్రాంగణం విస్తీర్ణం నుండి ప్రారంభించి వేదిక నిర్మాణం, అతిథుల స్వాగత ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, తాగునీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని అంశాలపై సూక్ష్మంగా చర్చించారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ప్రతి విభాగానికి బాధ్యతలను కేటాయిస్తూ, సమన్వయంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్వాగత కమిటీ, పార్కింగ్ కమిటీ, నీటి పంపిణి, వేదిక నిర్వహణ, మీడియా సమన్వయం, భద్రత వంటి విభాగాలను ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికలు ఖచ్చితంగా అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఎండబారిన ప్రాంతాలకు నీరు అందించగలిగితే వ్యవసాయ రంగంలో పెద్ద మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సాగునీరు అందుబాటులోకి వస్తే రైతుల ఆదాయం పెరగడమే కాకుండా వలసలు కూడా తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, మార్కాపురం జిల్లాల పశ్చిమ ప్రాంతాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.పశ్చిమ ప్రాంతాల రైతాంగం ఎదుర్కొంటున్న కరవు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగలిగే ప్రాజెక్టుగా వెలిగొండను అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, ఆలస్యం జరిగితే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని హెచ్చరించారు.రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టులు సమన్వయంతో అమలు కావడం ద్వారా కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కృష్ణా జలాల పంపిణి విషయంలో ప్రాంతీయ సమతుల్యత అవసరమని, అందుకు సంబంధించి సదస్సులో సవివరంగా చర్చించి స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ సదస్సు ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందించడం, సాగునీటి ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరించడం, రైతాంగ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను సూచించడం ప్రధాన లక్ష్యమని వివరించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వడమే కాకుండా, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే వేదికగా ఈ సదస్సు నిలవనుందని పేర్కొన్నారు. సదస్సులో నిపుణుల అభిప్రాయాలు, మేధావుల సూచనలు, రైతు ప్రతినిధుల అభ్యర్థనలు కూడా వినిపించే అవకాశం ఉందని తెలిపారు. ప్రాజెక్టుల పురోగతి, నిధుల వినియోగం, అమలు వేగం, అడ్డంకులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి నివేదిక రూపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పార్టీ శ్రేణులు గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, రైతులు, యువత, మహిళలు, వివిధ వర్గాల ప్రజలను సదస్సుకు రప్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి ప్రతినిధులు పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. సన్నాహక కార్యక్రమాల్లో పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొంటున్నారు. మొత్తం మీద ఈ సదస్సు ప్రాంతీయ సాగునీటి సమస్యలపై కీలక చర్చలకు వేదికగా నిలిచే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## అరుణాచలేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభంలో అన్నా



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలం, వేములకోట గ్రామం, కొట్టాలపల్లి ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన అరుణాచలేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు. డాక్టర్ పగడాల లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన ఈ హాస్పిటల్ సముదాయాన్ని పరిశీలించిన రాంబాబు, అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య వసతులను చూశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా ఆస్పత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన నూతన యంత్రాలు, అత్యాధునిక చికిత్స సౌకర్యాలు స్థానికులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆస్పత్రి ప్రారంభంతో పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి.

## కట్ట వారి వివాహ వేడుకలో,అన్నా రాంబాబు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలం, గోగులదిన్నె గ్రామంలో కట్ట వారి, వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. కట్ట చెన్నకేశవులు, లక్మమ్మ దంపతుల కుమారుడు కృష్ణమోహన్ వివాహం అన్నపూర్ణతో సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు. ఈ వేడుకకు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే , మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. వివాహ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వివాహ వేడుక సందర్భంగా అతిథులు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది

## పోగొట్టుకున్న పర్సు,, గంటల్లోనే యజమానికి చేరవేసిన పోలీసులు..



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ ):**

పోగొట్టుకున్న పర్సును వేగంగా గుర్తించి బాధితురాలికి సురక్షితంగా అప్పగిస్తూ త్రిపురాంతకం పోలీసులు తమ పనితీరును మరోసారి నిరూపించారు. త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చెన్నుబోయిన సౌభాగ్యం, సోమవారం మధ్యాహ్నం త్రిపురాంతకంలోని ఒక స్వీట్ షాప్ వద్ద తన పర్సును కోల్పోయింది.పర్సు కనిపించకపోవడంతో పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె వెంటనే త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు స్పందించి, సంఘటన జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. వాటి ఆధారంగా పర్సు ఎక్కడికి వెళ్లిందో గుర్తించారు.తదనంతరం పర్సును స్వాధీనం చేసుకుని, అందులో ఉన్న రూ.10,000 నగదుతో పాటు ఎటువంటి నష్టం లేకుండా సౌభాగ్యంకు తిరిగి అందజేశారు. పోయిన పర్సు తిరిగి దొరకడంతో బాధితురాలు ఉపశమనం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా తక్షణ చర్యలు తీసుకుని పర్సును వెతికి అప్పగించిన త్రిపురాంతకం ఎస్సై శివ రామయ్యతో పాటు పోలీస్ సిబ్బందిపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు చురుకైన విధానంతో వ్యవహరిస్తే ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల

# పరిష్కారానికి పిఆర్‌టీయూ ఏపీ భారీ ధర్నా

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**



మార్కాపురం జిల్లా, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ పిఆర్‌టీయూ ఏపీ ఆధ్వర్యంలో,మార్కాపురం జిల్లా కేంద్రంలో మంగళవారం విస్తృత స్థాయి ధర్నా కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు పిల్లి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నా వెంకటరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు మండలాల నుంచి భారీగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు తరలివచ్చి పాల్గొన్నారు. నినాదాలతో, డిమాండ్లతో ధర్నా ప్రాంగణం మార్మోగింది.ధర్నాను ఉద్దేశించి మాట్లాడిన పిల్లి రమణారెడ్డి, మండల విద్యాశాఖ కార్యాలయాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని మండలాల ఎంఆర్సీలలో జీతపు బిల్లుల వ్యవహారంలో అనవసర జోక్యం పెరిగిందని, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ఉపాధ్యాయుల జీతపు బిల్లులను కేవలం ఎంఆర్సీ సిబ్బందితోనే నిర్వహించేలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల సేవా నియమావళి ఇంకా పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే సమగ్ర సర్వీస్ రూల్స్ రూపొందించాలని కోరారు. కొత్త పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి కనీసం 30 శాతం ఇంటీరియర్ రిలీఫ్ మంజూరు చేయాలని, పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని వేతనాల్లో సవరణలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. మెమో 57 ప్రకారం 2003 డిఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ డిఎలు, జిపిఎఫ్, ఏపీజీఎల్ఐ, ఈఎల్ ఎన్‌క్యాష్మెంట్ బకాయిలు చెల్లింపులో తీవ్ర ఆలస్యం జరుగుతోందని, వెంటనే అన్ని బకాయిలను చెల్లించాలని కోరారు. ఉద్యోగి పదవీ విరమణ చేసిన రోజునే అన్ని రిటైర్మెంట్ ప్రయోజనాలు అందేలా స్పష్టమైన విధానం తీసుకురావాలని అన్నారు.విశ్రాంత ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రధాన కార్యదర్శి వెన్నా వెంకటరెడ్డి మాట్లాడుతూ, విద్యాశాఖలో పదోన్నతుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. జీవో 302ను పునరుద్ధరించి జూనియర్ లెక్చరర్లకు పదోన్నతులు కల్పించాలని, ఎస్ఏ తెలుగు, హిందీ ప్రమోషన్లలో ఎస్జిటీలకు 70 శాతం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు 30 శాతం నిష్పత్తిని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఖాతాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయమని, వెంటనే ఖాతాలు ప్రారంభించాలని కోరారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులను గ్రేడ్-1 హెచ్ఎంలుగా అప్‌గ్రేడ్ చేయాలని, ఉర్దూ, ఒరియా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి ఆయా పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే నియామకాలు చేపట్టాలని అన్నారు. ప్రతి ఉన్నత పాఠశాల, మోడల్ ప్రైమరీ పాఠశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించడం ద్వారా ఉపాధ్యాయులపై ఉన్న పరిపాలనా భారం తగ్గించాలన్నారు.ఉపాధ్యాయ రేషనలైజేషన్‌ను తరచుగా నిర్వహించడం వల్ల స్థిరత్వం దెబ్బతింటోందని, కనీసం ఐదేళ్లకు ఒకసారి మాత్రమే చేపట్టాలని డిమాండ్ చేశారు. జడ్పీ పరిధిలోని ఉపాధ్యాయుల కారుణ్య నియామకాలను కలెక్టర్ పరిధిలో పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను రద్దు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మండ్ల రామాంజనేయులు మాట్లాడుతూ, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, గురుకులాలను ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా ఉపాధ్యాయుల సేవా భద్రత పెరుగుతుందని అన్నారు.ఎంటీఎస్ విధానం వర్తింపజేయాలని, కేజీబీవీ నైట్ డ్యూటీ సిబ్బందికి ఉదయం రెండు గంటల మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ఆర్ట్, క్రాఫ్ట్, డ్రాయింగ్, పీఈటీ ఉపాధ్యాయులను పూర్తి కాల ఉద్యోగులుగా మార్చాలని, సంబంధిత సిబ్బందికి కనీసం 60 శాతం వేతన పెంపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఎంఆర్‌టీలు, సిఆర్టీలు, ఇతర సిబ్బందిని మళ్లీ క్లస్టర్ స్థాయికి కేటాయించి పనితీరును మెరుగుపరచాలని సూచించారు. 1998, 2008 డిఎస్సీ ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలని, ఐటిడిఎ, గురుకుల, కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో ఆయాలు, వార్డెన్లు, ట్యూటర్ల నియామకాలు చేపట్టాలని అన్నారు.ఇన్-సర్వీస్ వ్యాయామ ఉపాధ్యాయులకు బిపిఎడ్, ఎంపిఎడ్ చదివే అవకాశాలు కల్పించాలని కోరారు.ఎయిడెడ్ పాఠశాలల సమస్యలను కూడా ప్రస్తావిస్తూ, మరణించిన ఉపాధ్యాయుల స్థానంలో కారుణ్య నియామకాలు చేపట్టాలని, జీరో ఎన్‌రోల్మెంట్ ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వ పాఠశాలల్లో శాశ్వత నియామకాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులందరికీ ఇన్సూరెన్స్‌తో కూడిన ఈహెచ్ఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా ఏపీఎన్జీవో నాయకులు, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరై సంఘీభావం ప్రకటించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కనిగిరి, సి.ఎస్.పురం, పొదిలి, కొనకనమిట్ల, దోర్నాల, పెద్దారవీడు, మార్కాపురం, తర్లపాడు, రాచర్ల, గిద్దలూరు తదితర మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు. జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపారు.

## యర్రగొండపాలెం మండలంలో విద్యుత్ షాక్‌తో యువకుడి దుర్మరణం

**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ).**

యర్రగొండపాలెం మండల పరిధిలోని వీరభద్రపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై చెట్టుపై ఉన్న యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.గ్రామానికి చెందిన మెకల నాగరాజు జీవనోపాధి కోసం మేకల పెంపకం చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ క్రమంలో సోమవారం మేకల మేత కోసం చెట్టుపైకి ఎక్కి కొమ్మలు నరుకుతున్న సమయంలో 11 కెవి విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగిలాయి. దీంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రవాహం దేహంలోకి చేరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు.చెట్టుపైనే నాగరాజు కదలికలు లేకుండా ఉండటాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం విద్యుత్ సరఫరా నిలిపివేసి మృతదేహాన్ని కిందికి దించారు.

ఈ విషయం తెలుసుకున్న మృతుడికి కుటుంబ సభ్యులు విలపించగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామస్తులు విద్యుత్ లైన్ల సమీపంలో చెట్లు నరికే పనులు చేస్తున్నప్పుడు భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# తిరుమలలో శ్రీవారి దర్శనం.. వైఎస్సార్ కాంగ్రెస్ అగ్ర నాయకులు..

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ):**





కలియుగ దైవంగా పూజలందుకుంటున్న, శ్రీ వేంకటేశ్వర స్వామిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, తిరుమలలో భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. తెల్లవారుజామునే తిరుమల కొండపైకి చేరుకున్న నాయకులు, ఆలయ ఆచార విధానాల ప్రకారం స్వామి సన్నిధిలో, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. దర్శనం అనంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ దర్శనంలో పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఆదోని మాజీ ఎమ్మెల్యే వై. సాయిప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి, చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తిరుమలలో భక్తుల రద్దీ మధ్య నాయకులు స్వామి దర్శనం చేసుకుని కొంతసేపు ఆలయ ప్రాంగణంలో గడిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది వారికి దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి సేవలను సమీపంగా వీక్షించిన నాయకులు, ఆలయ సంప్రదాయాలను గౌరవిస్తూ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీవారి కృప రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రైతులకు అనుకూల వాతావరణం ఏర్పడాలని, సాగు నీటి సమస్యలు తగ్గాలని, పేదల జీవన స్థితి మెరుగుపడాలని ప్రార్థించామని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని, రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నిలకడగా ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం నెలకొనాలని కోరుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం కావాలని, విద్య, వైద్యం రంగాల్లో మరింత పురోగతి సాధించాలని స్వామిని ప్రార్థించినట్లు వెల్లడించారు. భక్తి భావంతో స్వామి నామస్మరణ చేస్తూ దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం నాయకులు తిరుమల పరిసర ప్రాంతాల్లోని పలు పుణ్యక్షేత్రాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమలలో జరిగిన ఈ దర్శనం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగుతూ, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నాయకులు చేసిన ప్రార్థనలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# వాల్మీకి మహర్షి దేవాలయంలో విద్యాశాఖ అధికారుల దర్శనం



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 21,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, కేంద్రంలోని తర్లుపాడు రోడ్డులో హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఎదురుగా ఉన్న శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయంలో మంగళవారం విద్యాశాఖ అధికారుల సందర్శన విశేషంగా జరిగింది. ఈ సందర్భంగా మార్కాపురం, కనిగిరి డివిజన్‌ల ఉప విద్యాశాఖ అధికారి మామిళ్లపల్లి శ్రీనివాసరెడ్డి, కొనకనమిట్ల మండల విద్యాశాఖ అధికారి–2 బరిగె నరసింహారావు, వెలిగండ్ల మండల విద్యాశాఖ అధికారి–2 రామిరెడ్డి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి పుష్పాలు సమర్పించి, ప్రాంతీయ ప్రజల శ్రేయస్సు, విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం దేవాలయ పరిసరాలను పరిశీలించి, నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం అభివృద్ధికి స్థానికుల సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ సలహాదారు మాగి పోలయ్య, గౌరవాధ్యక్షుడు భూపని కాశయ్య, అధ్యక్షుడు మండ్ల రామాంజనేయులు పాల్గొన్నారు. వారు దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికలను అధికారులకు వివరించారు.స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దేవాలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యకలాపాల విస్తరణకు అందరూ కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

# వివాహ సర్టిఫికెట్ సమస్యలకు చెక్. జిల్లా రిజిస్ట్రార్‌తో చర్చలు ఫలితం

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ):**



ప్రకాశం జిల్లాలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వివాహ సర్టిఫికెట్‌ల సమస్యలు పరిష్కార దిశగా కీలక ముందడుగు పడింది. సెఫి డయోసీస్ ప్రతినిధులు మంగళవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి వివాహ నమోదు సమస్యలపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చి, ఇకపై వివాహ నమోదు ప్రక్రియ సులభతరం కానున్నట్లు స్పష్టమైంది.జిల్లాలో సెఫి డయోసీస్ ఆధ్వర్యంలో జరిగిన అనేక వివాహాలు అధికారికంగా నమోదు కాకపోవడం వల్ల దంపతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా ప్రభుత్వ పథకాల అమలు, ఆధార్, బ్యాంకింగ్, వారసత్వ హక్కులు, విదేశీ ప్రయాణాలు వంటి అనేక సందర్భాల్లో వివాహ ధృవపత్రం అవసరం అవుతుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సెఫి డయోసీస్ నాయకత్వం ముందుకు వచ్చి అధికారులను కలవడం జరిగింది.ఈ సందర్భంగా సెఫి డయోసీస్ రాష్ట్ర కార్యదర్శి జెర్మియా, నెల్లూరు డయోసీస్‌కు చెందిన ప్రేమ్ కుమార్, ప్రకాశం జిల్లా బిషప్ ప్రకాష్ కలిసి జిల్లా రిజిస్ట్రార్‌ను కలిశారు.జిల్లాలో ఇప్పటి వరకు జరిగిన వివాహాల వివరాలను, నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న అడ్డంకులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా సెఫి డయోసీస్ ఆధ్వర్యంలో జరిగిన వివాహాలకు చట్టబద్ధ గుర్తింపు విషయంలో ఉన్న సందిగ్ధతను నివృత్తి చేయాలని కోరారు.వారి వినతిని గమనించిన జిల్లా రిజిస్ట్రార్, సెఫి డయోసీస్ ప్రభుత్వ అంగీకారం పొందిన సంస్థగా గుర్తింపు ఉన్నదని స్పష్టం చేశారు. దీంతో ఇకపై ఈ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన వివాహాలను అధికారికంగా నమోదు చేసుకోవచ్చని అంగీకారం తెలిపారు. అంతేకాకుండా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న వివాహాల నమోదు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చినట్లు తెలిసింది.ఈ పరిణామంతో చాలా కాలంగా వివాహ సర్టిఫికెట్ కోసం ఎదురు చూస్తున్న దంపతులకు ఊరట లభించనుంది. అధికారిక ధృవపత్రాలు లభించడం ద్వారా వారి వ్యక్తిగత, సామాజిక, ఆర్థిక వ్యవహారాలు సులభతరం కానున్నాయి. వివాహ నమోదు సమస్యలు పరిష్కారం కావడంతో క్రైస్తవ సంఘాల్లో ఆనందం వ్యక్తమవుతోంది.ఈ సమావేశంలో ప్రకాశం జిల్లాకు చెందిన పాస్టర్లు నాగేశ్వర రావు, జయరావు, ప్రసన్నకుమార్, ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి సహకరించిన అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కూడా కోరారు.జిల్లాలో వివాహ నమోదు వ్యవస్థ మరింత పారదర్శకంగా, సులభంగా అమలవుతుందనే నమ్మకాన్ని ఈ పరిణామం కల్పించింది. సెఫి డయోసీస్ ప్రతినిధులు తీసుకున్న ఈ చర్యలు సమస్య పరిష్కారానికి దోహదం చేయడంతో పాటు, ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశముంది.

# మృత్యుంజయ హోమం జరిపిస్తున్న జనసేన నాయకులు



**పాయకరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ).**

ఆంధ్రప్రదేశ్ ఉప ముక్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలని, త్వరగా కోలుకొని ప్రజా పరిపాలన లో భాగస్వామ్యం కావాలని రుద్రాభిషేకం మరియు మహా మృత్యుంజయ హోమం మంగళవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర జనసేన పార్టీ వాలంటీర్స్ కమిటీ ఇన్చార్జ్ బోడపాటి శివదత్ జరిపించారు. వేద దేవ పండితులతో మృత్యుంజయ మంత్రాలతో పవన్ కళ్యాణ్ పేరు మీదనా ఆరోగ్యం బాగుండి ప్రజల కోసం ప్రజల కార్యక్రమాలకు యధావిధిగా పాల్గొనాలని పూజా కార్యక్రమం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మరియు జనసేన నాయకులు తోట నగేష్, సేనాపతి బాబురావు, పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, కురుమదాస్ అప్పలరాజు, వాసుపల్లి గోవిందు, సూరాడ నూకరాజు, కొర్ని బద్రి, కొల్లు గోవింద్, పీక్కి స్వామి, పొన్నాడ భూలోక, జామి అప్పలరాజు, బల్లేపల్లి యేసుబాబు, పీక్కి గోవిందు, అర్జిల్లి, శ్రీను, మురళి, మహేష్, కొండ బాబు, రాజు, కోడా తాతిలు, బత్తుల బాబురావు, గబ్బర్ సింగ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు రక్షణ కవచం: బ్యాంక్ మేనేజర్ నందకుమార్



**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 18, ప్రజా ప్రతిభ.**

ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇవి ఆపద కాలంలో కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తాయని బుచ్చయ్యపేట గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నందకుమార్ అన్నారు. మండలంలో ఉన్న చినమదిన గ్రామానికి చెందిన పచ్చికూర నాగేశ్వరరావు అకాల మరణం చెందారు. దీని గురించి గ్రామ తెలుగుదేశం నాయకులు పచ్చికూర మాణిక్యం బ్యాంకు వెళ్లి తన ఖాతా వివరాలు అడిగి తెలుసుకొని ఏమైనా ఇన్సూరెన్స్ కట్ అవుతుందేమో అనుమానంతో బ్యాంకు వారిని సంప్రదించగా తన అకౌంటు నుండి 436 రూపాయలు ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకానికి కట్ అయినట్లు తెలుసుకొని బ్యాంకు వారిని సంప్రదించగా వారు తక్షణమే గుర్తించి రెండు లక్షల రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు మరియు గ్రామస్తులు చేతుల మీదుగా 2 లక్షల రూపాయలు చెక్ ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ నందకుమార్ ప్రజలతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాల ప్రాముఖ్యతను వివరించారు.ఉపముఖ్యమైన పథకాల వివరాలుపథకం పేరు రకం ప్రయోజనం (పిఎంజె జె బి వై) జీవిత బీమా ఏ కారణం చేతనైనా మరణిస్తే ?2 లక్షల పరిహారం. (పిఎం ఎస్ బి వై) ప్రమాద బీమా ప్రమాదవశాత్తు మరణించినా లేదా వైకల్యం చెందినా ?2 లక్షల వరకు సాయం.అల్ప ప్రీమియం - అధిక రక్షణ: చాలా తక్కువ వార్షిక ప్రీమియంతోనే ఈ బీమా సౌకర్యం పొందవచ్చు.అర్హత: పొదుపు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ఈ పథకాల్లో చేరవచ్చు.కుటుంబానికి భరోసా: ఇంటి యజమాని లేదా సంపాదించే వ్యక్తికి ఏదైనా అవాంతరం జరిగినప్పుడు, ఆ కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడకుండా ఈ పథకాలు కాపాడతాయి."ప్రమాదాలు, అనారోగ్యాలు చెప్పి రావు. అటువంటి క్లిష్ట సమయంలో మన కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడం మన బాధ్యత. బుచ్చయ్యపేట పరిధిలోని ఖాతాదారులు వెంటనే బ్యాంకుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలి.నందకుమార్ పిలుపునిచ్చారు.గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు స్థానిక గ్రామీణ బ్యాంక్ శాఖను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు పచ్చికూర మాణిక్యం మరియు గ్రామ ప్రజలు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలి

**- రుద్రాభిషేకం, మహా మృత్యుంజయ హోమం చేపట్టిన బోడపాటి శివ దత్**



**పాయకరావుపేట, ఏప్రిల్ 21( ప్రజా ప్రతిభ ) :**

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న ప్రజల మనిషి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల. పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి ఆదర్శమని, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర జనసేన పార్టీ వాలంటీర్స్ కమిటీ ఇంచార్జ్ బోడపాటి. శివ దత్ పేర్కొన్నారు పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగుండాలని, త్వరగా కోలుకొని ప్రజా పరిపాలనలో భాగస్వామ్యం కావాలని కోరుతూ, రుద్రాభిషేకం, మహా మృత్యుంజయ హోమం, ప్రత్యేక పూజలు శివదత్ నిర్వహించారు ఈ సందర్భంగా శివ దత్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉపాధి, గ్రామీణ అభివృద్ధి, పారదర్శక పాలన కోసం నిరంతరం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని శివ దత్ కొనియాడారు అంతేకాక, ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై నేనున్నానని చెప్పే నాయకుడు పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి బాధ్యతలు చేపట్టాలని, రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని శివ దత్ తెలిపారు అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ కురం దాసు అప్పలరాజు, ఉపమాక గ్రామ శాఖ అధ్యక్షులు పాము గణేష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బత్తిన శ్రీనివాసరావు, బత్తిన గోవిందు, గబ్బర్ సింగ్ నాని, సింగంపల్లి నర్సింగరావు, బాలేపల్లి ఏసు, బత్తుల బాబురావు, వాసుపల్లి గోవిందు, ఎలమంచిలి చంద్రరావు, పిక్కి స్వామి, కొల్లు గోవిందు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ పక్వాడాపై గ్రామాల్లో విస్తృత ప్రచారం




**నాతవరం, ఏప్రిల్,21,(ప్రజా ప్రతిభ)**

8వ పోషన్ పక్వాడా పై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు మంగళవారం మన్యపురట్ల గ్రామంలో అంగన్వాడీ సూపర్వైజర్ నాగజ్యోతి ఆధ్వర్యంలో గ్రామంలో 8వ పోషణ్ పక్వాడా పై ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు బాలింతలు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ఇవ్వాలని చిన్న వయసులో పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకూడదని రేడియేషన్ ద్వారా మెదడు ఎదుగుదల ఉండదని అలాగే షాపుల్లో చిప్స్ ను పిల్లలకు ఇవ్వరాదని బాలింతలకు తల్లిదండ్రులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నాగిరెడ్డి పల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎం పిడివో

**పెద్దపంజాణి ఏప్రిల్ 21(ప్రజాప్రతిభ).**



పెద్దపంజాణి మండలంలోని నాగిరెడ్డిపల్లి స్వర్ణ గ్రామాన్ని ఎంపీడీవో బాలాజీ తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, బయట వెళ్లేటప్పుడు రిజిస్టర్లో వివరాలు నమోదు చేయాలని, పెండింగ్ సర్వేలను పూర్తిచేయాలని, పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, మంచినీటి ట్యాంకులను క్లీనింగ్ క్లోరినేషన్ తప్పకుండా చేయించాలని ఎంపీడీవో సూచించారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
బుధవారం
22 ఏప్రిల్ 2026

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యం కోసం మృత్యుంజయ హోమం

## డీసీసీబీ చైర్మన్ కోన తాతారావుకు గాయం

### - ఆర్ కె ఆసుపత్రిలో పరామర్శించిన పీఏసీఎస్ చైర్మన్లు



**నక్కపల్లి , ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ):**
విశాఖపట్నం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ కోన తాతారావు కాలికి గాయం కావడంతో గాజువాకలోని ఆర్ కె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్లు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోన తాతారావును నక్కపల్లి పీఏసీఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, కోరుప్రోలు పీఏసీఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ, ఎస్. రాయవరం పీఏసీఎస్ చైర్మన్ తుంపాల నాగేశ్వరరావు, పెనుగొల్లు పీఏసీఎస్ చైర్మన్ పవన్ తదితరులు కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వైద్యులు తగిన చికిత్స అందిస్తున్నారని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా నక్కపల్లి పీఏసీఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ, కోన తాతారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో సహకార రంగ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. డీసీసీబీ చైర్మన్‌కు గాయం కావడంతో సహకార రంగ ప్రముఖులు, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచుల పదవీకాలం ముగింపు

### - గోడిచెర్ల పంచాయతీ ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో చలపతిరావు బాధ్యతలు స్వీకరణ



**నక్కపల్లి, ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ):**
రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సర్పంచుల పాలనా కాలపరిమితి ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీల పాలనా బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం మంగళవారం నక్కపల్లి మండల పరిధిలోని గోడిచెర్ల గ్రామ పంచాయతీకి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కె. చలపతిరావు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ప్రత్యేక అధికారి హోదాలో గ్రామానికి విచ్చేసిన ఎంపీడీవో చలపతిరావుకు మాజీ వైస్ ఎంపీపీ వైభవన రమణ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామ అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న పనులు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు నల్లల రత్నాజీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వారా గాంధీ, నల్లల నారాయణరావు, బోయిన సురేష్, నిట్లా సతీష్, నాగరాజు తదితర కూటమి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.సర్పంచుల పదవీకాలం పూర్తయినందున ప్రభుత్వ నిబంధనల ప్రకారం తదుపరి ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులే పాలనా వ్యవహారాలు చూస్తారని ఎంపీడీవో చలపతిరావు ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా చూస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు సహకరించాలని కోరారు.

## 'దోమలపై సమరం : హోం మంత్రి అనిత ఆదేశాలతో రాజయ్యపేటలో మందు పిచికారీ"



**నక్కపల్లి, ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ) :**
రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో మంగళవారం దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.పాయకరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండల టీడీపీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు నాయకత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, నక్కపల్లి మండల తహసిల్దార్ బి. చిన్ని కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సత్యం, పర్యవేక్షణలో రాజయ్యపేట కూటమి నాయకులు పాల్గొన్నారు.గ్రామంలో దోమల తీవ్రత అధికంగా ఉండటంతో అన్ని వీధుల్లో మందు పిచికారీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు హోం మంత్రి అనిత ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజయ్యపేట తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, యూనిట్ ఇంచార్జ్ వాసుపల్లి శివాజీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### - పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయంలో రుద్రాభిషేకం, అన్నదానం నిర్వహించిన జనసేన నేత బోడపాటి శివదత్

**నక్కపల్లి , ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని ప్రజా పరిపాలనలో తిరిగి చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ జనసేన నాయకులు మంగళవారం పాయకరావుపేటలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర జనసేన పార్టీ వాలంటీర్స్ కమిటీ ఇంచార్జ్ బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో పాయకరావుపేటలోని శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మహా మృత్యుంజయ హోమం, రుద్రాభిషేకం ఘనంగా జరిపించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పవన్ కళ్యాణ్ పేరు, గోత్ర నామాలతో సంకల్పం చెప్పి, ఆయన ఆయురారోగ్యాల కోసం ప్రత్యేకంగా మృత్యుంజయ మంత్ర జపం చేశారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన యథావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనేలా భగవంతుడు ఆశీర్వదించాలని పండితులు ప్రార్థించారు.హోమం అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు, స్థానికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు, జనసేన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన నాయకులు తోట నగేష్, సేనాపతి బాబురావు, ఉప్మాక గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, కురుమదాస్ అప్పలరాజు, వాసుపల్లి గోవిందు, సూరాడ నూకరాజు, కొర్ని బద్రి, కొల్లు గోవింద్, పీక్కి స్వామి, పొన్నాడ భూలోక, జామి అప్పలరాజు, బల్లేపల్లి యేసుబాబు, పీక్కి గోవిందు, అర్జిల్లి, శ్రీను, మురళి, మహేష్, కొండబాబు, రాజు, కోడా తాతిలు, బత్తుల బాబురావు, గబ్బర్ సింగ్, గోవింద్,



తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా జనసైనికులు, అభిమానులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేస్తున్న విషయం తెలిసిందే.

## వైఎస్సార్సీపీ నేతల కీలక భేటీ ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### - రాష్ట్ర కార్యదర్శి "వీసం రామకృష్ణ"



**నక్కపల్లి, ఏప్రిల్ 21, (ప్రజా ప్రతిభ) :**
గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం రాజయ్యపేటలో పీక్కి నూకరాజు నివాసంలో జరిగింది. జడ్పీటీసీ కాసులమ్మ, మాజీ సర్పంచ్ పీక్కి రాంబాబు, మాజీ ఎంపీటీసీ పీక్కి తాతిలు, మైలపల్లి బాబ్జి, మైలపల్లి సూరిబాబు, యెజ్జల అప్పలరాజు ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు.పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. అందరూ ఐకమత్యంతో కలిసి పనిచేసి గ్రామస్థాయి నుంచే వైఎస్సార్సీపీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు.కొత్త చేరికలు, సన్మానాలు ఈ సందర్భంగా కారే రాజుబాబుకు వీసం రామకృష్ణ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నూతనంగా నియమితులైన మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల గోవిందరావును జడ్పీటీసీ కాసులమ్మ, రాజయ్యపేట నాయకులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం వీసం రామకృష్ణ సమక్షంలో జరిగింది.హాజరైన నేతలు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొర్ల గోవిందరావు, వైస్ ఎంపీపీ వెలగ ఈశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకర వెంకటరావు, ప్రచార కమిటీ అధ్యక్షుడు కొప్పిశెట్టి హరి, స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు యలమంచిలి చందు, మహిళా విభాగం అధ్యక్షురాలు రోహిణి రాణితో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తల సమస్యలు పరిష్కారమే లక్ష్యం

### - 'కార్తకర్తే అధినేత' కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అప్పలనాయుడు



**మాడుగుల,ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ:**
మాడుగుల మండలం డీ.గొటివాడ, తాటిపర్తి గ్రామాల్లో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు మంగళవారం 'కార్యకర్తే అధినేత' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కూర్చొని మాట్లాడి వారి సమస్యను నేరుగా తెలుసుకున్నారు. వాటిని పరిష్కరిస్తానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు నందారపు సన్యాసిరావు, టిడిపి మండల కార్యదర్శి పుప్పాల రమేష్,క్లస్టర్ ఇన్చార్జ్ మజ్జి లక్ష్మణరావు, భీశెట్టి విజయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసరి చందు జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు

**మాడుగుల, ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ:**
హల్వా వర్తకులు దాసరి ప్రసాద్ సోదరుడు దాసరి భీమరాజు, యశోదా దేవి దంపతుల కుమారుడు దాసరి చందు.ఆకస్మిక మరణం పొందడంతో ఆయన జ్ఞాపకార్థం సెయింట్ ఆన్స్ వృద్ధాశ్రమంలో వృద్ధులందరికీ భోజనంతో పాటు ఆసుపత్రిలో పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం నిరుపేదలు 400 మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. డాక్టర్ విద్య చదువుతూ ఆకస్మాత్తుగా చనిపోవడంతో కుమారుడు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ, దాసరి



చందు పేరున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో దాసరి సాయి, మౌనిక పాల్గొన్నారు.

## శృంగవరంలో శ్రీ శ్రీశ్రీ పాదాలమ్మ తల్లి జాతర మహోత్సవం



**నాతవరం, ఏప్రిల్,21,(ప్రజా ప్రతిభ)**
నాతవరం మండలం శృంగవరం గ్రామంలో శ్రీ పాదాలమ్మ తల్లి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి పసుపు, కుంకుమలు అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసి, తాగునీరు, ప్రసాదాల పంపిణీ వంటి సదుపాయాలు కల్పించింది.పండుగ సందర్భంగా ఆలయం ప్రాంగణం అంతా విద్యుత్ అలంకరణతో ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలలు జరక్కుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి భద్రతను పర్యవేక్షించారు. .సాయంత్రం భక్తులను అలరించేలా సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా తప్పెటగుళ్లు, కోలాటం ప్రదర్శనలు భారీ మందు గుండు సామాగ్రి, ప్రజలను ఆకట్టుకున్నాయి. డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం యువతను విశేషంగా అలరించి పండుగకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. మొత్తం మీద జాతర మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## సినీ ప్రముఖులచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న వి ఎస్ అర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వడ్డీ సత్యరావు.




**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 20, ప్రజా ప్రతిభ.**
అనకాపల్లి జిల్లా, బుచ్చయ్యపేట మండలం, పొట్టిదొరపాలెం గ్రామానికి చెందిన వి ఎస్ అర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వడ్డీ సత్యరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు"ను అందుకున్నారు. హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గాన సభ దీక్షితల్ హాల్ లో ఆదివారం జరిగిన ఘన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును సినీప్రముఖుల చేతుల మీదుగా స్వీకరించారు.వ్యవసాయ కూలీలుగా జీవనోపాధి సాగించిన డాక్టర్ వడ్డీ కన్నయ్య కృష్టమ్మా దంపతుల కుమారుడైన సత్యరావు చిన్ననాటి నుంచే తల్లిదండ్రుల కష్టాలు, సమాజం పట్ల బాధ్యతలను గ్రహిస్తూ పెరిగారు. పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో గ్రామంలో విలేజ్ ఆర్ఎంపీ డాక్టర్‌గా సేవలు ప్రారంభించారు.అనంతరం "వీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేదలు, వృద్ధులకు ఉచిత వైద్యసేవలు, ఆహార సహాయం అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పలువురు సంస్థలు ఇప్పటికే పలువురు అవార్డులతో సత్కరించగా, తాజాగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా సత్యరావు మాట్లాడుతూ, "ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తోంది. ఇంకా ఎక్కువ మంది పేదలకు సేవ చేసే దిశగా కృషి చేస్తాను" అని తెలిపారు. గ్రామస్తులు, బంధుమిత్రులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## చెత్తకు నిత్యావసరాలు

### - స్వచ్ఛ రథం సేవలపై విద్యార్థులకు అవగాహన

**మాడుగుల,ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ:**
మాడుగుల మండలం గొట్టివాడ అగ్రహారం గ్రామంలో ఎంపిడిఒ కొంకి అప్పారావు ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధి అధికారి పి.సత్యనారాయణ స్వచ్ఛ రథంపై గ్రామ ప్రజలకు, జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఇంటి నుంచి వచ్చే పొడి చెత్తను భద్రపరిచి నేరుగా స్వచ్ఛ రథానికి అందించడం వలన



తిరిగి కావలసిన నిత్యావసర సరుకులు లేదా వచ్చిన తూకం తగ్గట్టుగా నగదును ఇస్తున్నట్టు తెలిపారు. గ్రామంలో సుమారు 250 కేజీల తడి చెత్త పొడి చెత్త సేకరించటం ద్వారా ప్రజల్లో మంచి స్పందన లభించిందని తెలిపారు.

# పొంగలి పాక గ్రామంలో అంగన్వాడి సెంటర్ వద్ద " పోషన్ పక్వాడి"





**మాడుగుల ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ**

పొంగలి పాక గ్రామంలో అంగన్వాడి సెంటర్ వద్ద " పోషన్ పక్వాడి" పోషకాహారం గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడి లో ఉన్న ఐదు సంవత్సరాల లోపల ఉన్న పిల్లలు తీసుకోవలసిన ఆహారం, అంగన్వాడి ద్వారా అందుతున్న సదుపాయాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇస్తున్న సరుకులు వాటిని తప్పనిసరిగా గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకొని ఆరోగ్యవంతమైన బిడ్డలకి జన్మనిచ్చి మంచి సమాజ నిర్మాణానికి ప్రతి తల్లి బాధ్యతగా ఉండాలని, అలాగే కేవలం గర్భిణీ స్త్రీ ఆరోగ్యంగా ఉండాలి అంటే కుటుంబంలో ఉన్న భర్త అత్తమామలు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మించడం కోసం అందరి బాధ్యత అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలుచే అంగన్వాడి సెంటర్ లో ఇస్తున్న గుడ్లు, చక్కిలు, బెల్లం, బాలామృతం, ఎండు ఖర్జూరం, పాలు, తదితర సామాగ్రిచే బిస్కెట్లు, కేకు, రొట్టిలు, దోసెలు తినుబండారంలో తయారు చేయించి గ్రామ ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది, ఇదివరకు పెద్దలు తీసుకునే ఆహారంలో గంటిలు, రాగులు, ఊదలు, జొన్నలు, కొర్రలు, వాణిజ్య పంటలని పండించి తినటం వలన ఎంతో ఆరోగ్యంగా ఉండేవారిని అదే విధంగా ఇప్పుడు కూడా ఈ విధమైన పంటలు పండించి ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటలను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఐసిడిఎస్ పిఓ ఎర్రి యమ్మ గారు,, సూపర్వైజర్ ఈశ్వరమ్మ గారు,, పంచాయతీ అభివృద్ధి అధికారి ప్రసాద్ గారు,, అబ్దుల్, శ్రీను, భరత్ కుమార్, ఎక్స్ సర్పంచ్ నాయన సత్యనారాయణ,, జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు పిఎసిఎస్ చైర్మన్ ఉండూరు దేవుడు, అంగన్వాడి టీచర్లు వరలక్ష్మి, సుజాత, రామలక్ష్మి, రూప, కనక రత్నం మరియు స్కూల్ టీచర్లు,, వెలుగు వివోఏ రాజేష్, జనసేన పచ్చి కూర నాగు, ఎక్స్ ఎంపీటీసీ పల్లికల దేవుడు, పాల సోసైటీ అధ్యక్షుడు నాయన జోగి నాయుడు,, గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు ఉపాధి హామీ పథక శ్రామికులు డ్వాక్రా మహిళలు పాల్గొనడం జరిగింది.

## అక్రమాలకు పాల్పడిన నిధుల రికవరీ

## ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ ప్రజావేదిక



**మాడుగుల, ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మార్చి 3వ తేదీ నుండి 30 తేదీ వరకు మాడుగుల మండలంలో 29 పంచాయతీలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి 18వ విడత సామాజిక తనిఖీ నిర్వహించి గ్రామ సభలు నిర్వహించారు. మంగళవార మాడుగుల మండల పరిషత్ ఆవరణలో డిస్ట్రిక్ట్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీలలిత, అంబుడ్స్మన్ పర్సన్ డి. వేణుగోపాల్, ఎస్ఆర్పి సీహెచ్ రామచంద్ర, ఏపిడి రవీంద్ర ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ప్రతీ గ్రామంలోనూ ఫీల్డ్ అసిస్టెంట్ (విఆర్పి) ద్వారా జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి పనులను పరిశీలించి పూర్తి వివరాలు వారి ద్వారా అడిగి తెలుసుకుని కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి అవకతవకలు జరగడంతో వాటిని రికవరీ చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం. ఉపాధి హామీ పథకం పిఆర్ జెఈ ఎస్.శ్రీనివాసరావు, ఏవో జీవీఎస్. గోపాలరావు, ఎస్ఆర్ఆజీఎస్ ఏపీవో జె.మురళీకృష్ణ. ఈసీ గంద్రేడ్డి రమేష్ అధికారులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కాణిపాకం

## వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఏప్రిల్ 21 రామకుప్పం (ప్రజా ప్రతిభ)**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పరితపించే వ్యక్తి అని రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో త్వరగా కోలుకోవాలని కుప్పం జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం కానిపాకం ఆలయంలో జనసేన కుప్పం నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మునుపటి కంటే వందరెట్లు ఉత్సాహంతో తిరిగి ప్రజాసేవలో అడుగు పెట్టాలని ఆయన ఆశయ సాధనలో ఎలాంటి ఆటంకాలు రాకూడదని ఆకాణిపాకం వినాయకుని ఆశీస్సులు పవన్ కళ్యాణ్ పై ఎల్లవేళలా ఉండాలని నరేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల అధ్యక్షులు హరీష్. అమీర్. కిషోర్. బాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల పరిషత్

## మోడల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):**

కోటమండలంవెంకన్నపాలెం లో మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు ఘనంగా వార్షికోత్సవం మంగళవారం జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా తల్లిదండ్రులు పిల్లలను సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకి ముస్తాబు చేసి పాఠశాలకి పంపించారు. కార్యక్రమంలో విద్యార్థులచేసాంస్కృతికకార్యక్రమాలు,ఆటల పోటీలు, ఘనంగా నిర్వహించారు.తల్లిదండ్రులు తో పిల్లల చదువు గురించి ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు కూడా పలు సూచన లు ఇచ్చారు.పాఠశాల హెడ్మాస్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం తల్లిదండ్రులకు, పిల్లలుదగ్గరుండి పెట్టించారు.. వచ్చిన తల్లిదండ్రులను మీ ఇంటి చుట్టుపక్కల ఉన్న పిల్లలను కూడా మన పాఠశాలలో చేర్పించడానికి తమ వంతు సహాయం చేయాలని కోరారు.అలాగే ఈ నెల 23 నుండి జూన్ 12 వరకు వేసవి సెలవులు ఉంటాయని తెలిపారు. ఈ సెలవులు కాలంలో విద్యార్థులను చెరువుల దగ్గరకు ఎండకు తిరగకుండా చూసుకోవాలని తల్లి తండ్రులకు పలుసూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ లు మరియు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మోడల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం



**నాతవరం, ఏప్రి21,(ప్రజా ప్రతిభ)**

ఉత్సాహంగా నాతవరం మండల కేంద్రంలో గల మోడల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నాయి ఈ వార్షికోత్సవం పరస్కరించుకొని ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన వక్తలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న వయసులో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రశంసించారు అనంతరం ప్రైమరీ మోడల్ స్కూల్ దత్తత చేసుకున్న నాతవరం ఎస్సై వై, తారకేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు విద్యార్థులకు వివిధ రకాల ఎన్సీసీ దుస్తులు. క్రీడలకు సంబంధించిన దుస్తులు అలాగే క్రీడ సామాగ్రిని, వేసవిలో చదువుకోవడానికి స్టడీ మెటీరియల్ను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు బ్రహ్మాజీ కె, వరహాల బాబు, మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు, వెలమ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు రాజాన సూర్యచంద్ర, కొండ్రు మరిడియ, వైఎస్ఆర్సిపి మేధావుల విభాగం అధ్యక్షులు పైల పోతురాజు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగ వెంకటకృష్ణారావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు పైల సూరిబాబు, శెట్టి వరలక్ష్మి, పి, రాజబాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె, మృదుభాషిని, ఉపాధ్యాయులు పైలవరహాల బాబు, ఎస్, జగన్నాథరావు, లోవ కుమారి, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కుప్పం మల్లనూరు పరిధిలో భారీ కొండచిలువ




**ఏప్రిల్ 21 కుప్పం (ప్రజా ప్రతిభ)**

మల్లనూరు గ్రామ పరిధిలోని జడ్పీ హైస్కూల్ వెనుక వైపు ఈరోజు ఒక పెద్ద కొండచిలువ కనిపించడం స్థానికుల్లో కలకలం రేపింది. అయితే అప్రమత్తంగా వ్యవహరించిన గ్రామానికి చెందిన యువకులు ధైర్యసాహసాలతో ఆ కొండచిలువను ఎటువంటి ప్రమాదం కలగకుండా చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు.తదుపరి వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఆ కొండచిలువను స్వాధీనం చేసుకుని, సురక్షితంగా అడవిలో విడిచిపెట్టేందుకు తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గ్రామ యువకుల ధైర్యం, సమయస్ఫూర్తి అభినందనీయమని స్థానిక ప్రజలు ప్రశంసించారు. అలాగే, అటవీ శాఖ అధికారులు సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి వన్యప్రాణులు కనిపించినప్పుడు స్వయంగా పట్టుకునే ప్రయత్నం చేయకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

## ధైర్య స్పర్శ వాహనం ద్వారా ప్రజలకు అవగాహన




**శాంతిపురం,ఏప్రిల్ 21 (ప్రజా ప్రతిభ):**

సురక్ష చిత్తూరు - మీ భద్రత మా బాధ్యత కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం,రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ధైర్య స్పర్శ వాహనం ద్వారా మండలంలోని ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం రాళ్ళబూదుగూరు ఎస్సై ఐ.నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు (క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్)మరియు గంజాయి వినియోగంవల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు వివరించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజల సహకారం అవసరమని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మాడుగుల ఎలక్ట్రానిక్ మీడియా

## జర్నలిస్టుల నూతన కార్యవర్గం ఏర్పాటు

**- చోడవరం నుంచి వేరు అయి మాడుగుల**

**యూనియన్ ఏర్పాటు**

**- అధ్యక్షుడుగా 'గెడ్డం నగేష్'**

**- ప్రధాన కార్యదర్శిగా 'రేణం స్వామినాయుడు**




**కె.కోటపాడు, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):**

మాడుగుల నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశం కె.కోటపాడు అయ్యన్న విద్యా సంస్థలలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీయూడబ్ల్యూజే అనుబంధ సంస్థగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ పరిధిలో ఇప్పటివరకు చోడవరం, మాడుగుల అసోసియేషన్ ఉమ్మడిగా ఉండేవి. తాజాగా చోడవరం, మాడుగుల వేర్వేరుగా యూనియన్లు ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఎ. పి. ఇ. ఎం. జె. అసోసియేషన్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.హనుమంతరావు, సీనియర్ జర్నలిస్టులు చోడవరం ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి గజ్జి బాలగంగాధర్, ప్రస్తుత ప్రధాన కార్యదర్శి నేమాల సతీష్ సమక్షంలో జరిగిన ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గెడ్డం నగేష్, ప్రధాన కార్యదర్శిగా రేణం స్వామినాయుడు, కోశాధికారిగా నీలి శ్రీను,ఉపాధ్యక్షుడిగా దార్ల శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా ఉగ్గిన హరిబాబు, కార్యవర్గ సభ్యులుగా పట్నాల నాగభూషణం, శీతా గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికైన నూతన కార్యవర్గం ప్రతినిధులను పాత్రికేయులు అభినందనలు తెలిపి, శాలువాలతో సత్కరించారు.అనంతరం ఇటీవల ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయూ) జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎంపికయిన సీనియర్ జర్నలిస్ట్ కుబిరెడ్డి రాధాకృష్ణను, సీనియర్ పాత్రికేయులు గజ్జి బాల గంగాధర్, నేమాల సతీష్ తదితరులు ఏపీయూడబ్ల్యూజే, ఏపీఈఎంజేఏ ప్రతినిధిలు ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను బహుకరించి శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఏపీఈఎంజేఏ ట్రెజరర్ ఇ.శంకర్రావు, బిగ్ టీవీ రిపోర్టర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ఆటలపాటల ద్వారా పెంచాలి

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దయ్య.**



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):**

పిల్లలను ఆటల పాటల ద్వారా మెరుగైన జ్ఞానం పొందే విధంగా తలిదండ్రులు చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాలు సిద్దయ్య పేర్కొన్నారు. సోమవారం గూడూరు అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చెన్నూరు సీతవీది లో అంగన్వాడి కేంద్రంలో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని అర్బన్ సి డి పిఓ మెహబూబి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోషణ్ పక్వాడ ప్రధాన ఉద్దేశం చిన్న పిల్లలకు ఫోన్లకు దూరంగా ఉంచాలని ఫోన్లు చూపిస్తూ ఆహారం పెడితే మెదడు పెరగదు అన్నారు. అదేవిధంగా జంక్ ఫుడ్స్ నిషేధించే విధంగా తల్లులు చూడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివ జ్యోతి కార్యకర్తలు రమణమ్మ,భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడివో



**పెద్దపంజాణి ఏప్రిల్ 21(ప్రజాప్రతిభ).**

పెద్దపంజాణి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో బాలాజీ సందర్శించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వేతదారులకు త్రాగు నీటిని అందించాలని సూచించారు.వేతన దారులకు క్షేత్రస్థాయి సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.

# 750 ఎకరాల బీడు భూములను సాగులోకి తేవడమే లక్ష్యం

## ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం



**పెద్దపంజాణి ఏప్రిల్ 21(ప్రజాప్రతిభ).**

మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పెద్దపంజాణిలో పాఠశాల వార్షికోత్సవం ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిరి. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ,కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్. నరసింహారెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మనమందరము కృషి చేయాలని మరియు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న కార్యక్రమాలను గురించి వివరించరి. ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజనం, స్టూడెంట్ కిట్ మరియు ఇంగ్లీష్ మీడియం లో బోధన గురించి తెలియజేసారు. చక్కగా చదివే విద్యార్థులకు, హాజరు ఎక్కువగా ఉన్న విద్యార్థులకు, మరియు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమానికి ఎస్ఎంసి చైర్పర్సన్ వీణ, వైస్ చైర్ పర్సన్ కాలేశా, ఉపాధ్యాయులు ఇందిరా, తేజోవతి , పహీమున్నీసా, మరియు నాగరాజా పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి సిబ్బంది ప్రజలతో సఖ్యతగా మెలగాలి

### -జిల్లా హౌసింగ్ పీడీ సుబ్రమణ్యం.



**పెద్దపంజాణి ఏప్రిల్ 21(ప్రజాప్రతిభ).**

జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారంఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సాయంత్రం గృహ నిర్మాణ శాఖ ,ఉపాధి హామీ శాఖల సమన్వయ సమీక్షా సమావేశాన్ని హౌసింగ్ జిల్లా పథక సంచాలకులు సుబ్రమణ్యం నిర్వహించారు. గృహ నిర్మాణ పథకానికి సంబంధించి లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులకు సంబంధించిన సమాచారాన్ని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ సిబ్బంది తెలియజేయాలని, రెండు శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గృహ నిర్మాణాలతో పాటు మరుగుదొడ్లను కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. లబ్ధిదారులతో ప్రజలతో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది సంయమనంతో పనిచేయాలని సఖ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. పలమనేరు హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మూర్తి, ఎంపీడీవో బాలాజీ ,ఉపాధి హామీ ఏపిఓ మురుగేషన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గోడన్ నుంచి బియ్యం తరుగులు డీలర్లు బేజారు

### - షాపుల్లో స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయండి

### - గ్రామాల్లో జరిగే సంఘటనలు అధికారులు దృష్టికి తీసుకురండి



**పెద్దపంజాణి ఏప్రిల్ 21(ప్రజాప్రతిభ).**

మండల తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో తహసిల్దార్ రామ్మూర్తి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశం మేరకు ఇప్పుడు జరుగుతున్న జన గణన కార్యక్రమంలో డీలర్లు భాగస్వామ కావాలని అన్నారు. అదేవిధంగా మండలంలో ప్రతినెల జిల్లా మండల రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహిస్తామని చౌక దుకాణాల్లో నిలువలు స్టాక్ బోర్డులు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని డీలర్లను ఆదేశించారు. డీలర్లు కూడా రెవెన్యూలో భాగంగా కాబట్టి గ్రామాల్లో జరిగే సంఘటనలు అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా చౌక దుకాణం ముందు త్రాగునీరు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఉదయము సాయంత్రం నుంచి రాత్రి వేళల్లో నిత్యవసరాలు పంపిణీ చేసి కారుదారులకు సహకరించాలని తెలియజేశారు. మండలంలోని డీలర్లు అందరూ గోడన్ నుంచి వచ్చే బియ్యం తూకాల్లో తేడాలు ఉన్నాయని, గన్ని తూకాలు కూడా ఇవ్వలేదని, మాకు సక్రమంగా సరైన తూకంతో బియ్యం పంపిణీ దిగుమతి చేయాలని తహసిల్దార్ కు డీలర్లు విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రమేష్, డీలర్లు పాల్గొన్నారు.

## వైసీపీ స్టేట్ కో -ఆర్డినేటర్ సజ్జలను కలిసిన కె. ఆర్. పి. ఆర్

**వెంకటగిరి,ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ ):**



వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు,వైసీపీ స్టేట్ ఎగ్జ క్యూటివ్ మెంబర్ కలిమిలి రాంప్రసాద్ రెడ్డి (కె. ఆర్. పి. ఆర్) మంగళవారం బెంగుళూరు ఎయిర్ పోర్ట్ లో వైసీపీ స్టేట్ కో - ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా వైసీపీ పార్టీ బలోపేతంకు సంబందించిన పలు అంశాలు,ప్రస్తుత రాజకీయ విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

- మరో నెలలో జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి
- చెక్ డ్యాం నిర్మించడంతో పాటు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొస్తాం
- ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులున్నపటికీ దళిత గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):**

వెంకటాచలం మండలం పూడిపర్తిలో దశాబ్దాలుగా బీడుగా ఉన్న భూముల సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. జంగిల్ క్లియరెన్స్ పనుల పరిశీలన,...అక్కడే అధికారులతో సమీక్షచారు. డ్వామా పీడీ గంగాభవాని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శోభారాణి తదితరులతో చర్చలు నిర్వహించాలని సాధ్యమైనంత త్వరగా భూములను సాగులోకి తేవడంపై సమాలోచనలు చేస్తున్నట్లుతెలిపారు. పూడిపర్తిలో 1981లో 191 మంది దళితులకు 382 ఎకరాలు పంపిణీ చేశారు.



దాదాపు 45 ఏళ్లుగా ఈ భూములను బీడుగా పెట్టారు. 382 ఎకరాలు పోను మరో 158 ఎకరాలు పంపిణీ చేయాల్సివుంది. అడవిగా మారిన ఈ భూములను గత జనవరిలో అధికారులతో కలిసి సందర్శించారు. అప్పటి నుంచి మిషన్లతో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు .ఇప్పటి వరకు 230 ఎకరాలు శుభ్రం చేశారు..మరో 320 ఎకరాలు క్లియర్ చేయాల్సివుంది. మరో నెలలో ఆ పనులు కూడా పూర్తవుతాయి. నాలుగైదు రోజుల్లో అధికారులతో మరో సమావేశం నిర్వహిస్తాం. ఒక ప్రాంతం లో చెక్ డ్యాం నిర్మించి మరో ప్రాంతంలో లిఫ్ట్ పెట్టాలని చెబుతున్నారు. జలధార కార్యక్రమంలో భాగంగా చెక్ డ్యాం నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. మరో 37 ఎకరాల గిరిజనుల భూములకు కూడా లిఫ్ట్ పెట్టాల్సివుంది. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని ఈ భూములకు సాగునీరు అందించి సాగులోకి తెస్తాం. 1992లో 71 మంది నిరుద్యోగులకు మరో 71 హెక్టార్లు పంపిణీ చేశారు. ఆ భూముల్లో కొందరు రొయ్యల సాగు చేసుకుంటుండగా, మరికొందరివి బీడుగా ఉన్నాయి...ఆ భూములనూ సాగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తాం. దళితులు, గిరిజనులకు ప్రభుత్వం పంపిణీ చేసిన వందల ఎకరాల భూములు ఇలా నిరుపయోగంగా మారడం సరికాదు. భూములు సాగుకు అవసరమైతే ఎంపీ ల్యాడ్స్ ద్వారా వసతులు కల్పించే ప్రయత్నం చేస్తాం.

## పల్లె శుభ్రత మనందరి బాధ్యత స్వచ్ఛభారత్

### - వాకాడు ఎంపీడీవో సాయి ప్రసాద్



**వాకాడు ఏప్రిల్ 21 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లావాకాడు మండల పరిధిలోని తొమ్మిది గ్రామ పంచాయతీలకు మొదటి విడతగా 9 ద్విచక్ర సైకిల్స్ కేటాయించినట్లు ఎంపీడీవో సాయిప్రసాద్ తెలిపారు. వార్షిత్ గాని మెరుగుపరిచే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న క్లాప్ మిత్రులు ఉపయోగించి తప్పనిసరిగా ప్రతి ఇల్లు తిరుగుతూ చెత్తన సేకరించాలని ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త, ఈ రెండు చెత్త నా వేరు వేరు చేసి సైకిల్లో ఉన్న డబ్బాలో వేసి పెద్ద గ్రామాల్లో నూరు శాతం డోర్ టు డోర్ కలెక్షన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా స్వచ్ఛ రథం గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలు తమ వద్ద ఉన్న ప్లాస్టిక్, రబ్బరు, ఇతర పనికిరాని వ్యర్థాలను వారికి ఇచ్చి దానికి బదులుగా అవసరమైన నిత్యవసర వస్తువులను తీసుకొని మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. వాకాడు 2 దుగరాజపట్నం 2 నెల్లిపూడి 1 కల్లూరు 1 జెమిని కొత్తపాలెం 1 నిడిగుర్తి1 పుడిరాయి దొరువు 1 మొత్తం సైకిళ్ళు 9 మొత్తం వాకాడు మండలానికి సంబంధించి, పంచాయతీలకు ఇచ్చినటువంటి సైకిల్లను ఉపయోగించి,తడి చెత్త,పొడి చెత్త, వేరు వేరు చేసి శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో సాయి ప్రసాద్ తెలిపారు.

## క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్

### - దర్గామిట్ట పోలీసులు,పూర్తి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అజిత వాజెండ్ల.







**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):**

జిల్లా డిస్ట్రిక్ట్ పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అజిత వాజెండ్ల దర్గామిట్ట పోలీసు స్టేషన్ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న ముఠా అరెస్ట్ కు సంబంధించిన వివరాలు తెలియ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర డి జి పి ఆదేశాల మేరకు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాము,బెట్టింగ్ కు పాల్పడుతున్న పాత నేరస్తులు ఇచ్చిన సమాచారం ఆధారంగా, లాడ్జి ల్లో చేసిన తనిఖీలు లో దొరికిన ఆధారాలతో బెట్టింగి రాకెట్ ను చేధించాము. ఈ బెట్టింగ్ కేసులో నిందితులు తో పాటు 2,05,200 నగదు,13 సెల్ఫోన్లు,ఒక టీవీ నీ స్వాధీనం చేసుకున్నాం..28 బ్యాంకులు ద్వారా బెట్టింగ్ ఖాతాలు నిర్వహించారు అని గుర్తించాము. ఐ పి ఎల్ సీజన్ లోనే ఈ ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి, 37 లక్షలు బ్యాంక్ ఖాతాలు లో లావాదేవీలు జరిగాయని గుర్తించాము. ఫరియాజ్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నరాధేఎక్సే యాప్ ద్వారా బెట్టింగ్ కు పాల్పడుతున్న ఫరియాజ్..కొండూరు రాజు, ఫరియాజ్ ప్రధానంగా మరో 8 మంది నిందితులు గా ఈ బెట్టింగ్ వ్యవహారం నిర్వహిస్తున్నారు..ఈ కేసులో ఇప్పటికీ 12 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాము, మరో ఇద్దరికోసం గాలింపు చేపడుతుతున్నాం. యువత బెట్టింగులకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు. జిల్లా లో ఆన్లైన్ బెట్టింగ్ పై ఎవరికైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలి అని జిల్లా ఎస్పీ అజిత వాజెండ్ల తెలియచేశారు.

## భారత రాజ్యాంగం.... భారతీయుల బాధ్యత

### డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతి మహోతవాలు.



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ):**

ఎ పి కులాల సశీక్షేమ సంగం, రిపబ్లికన్ యూనియన్ అఫ్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ నెల్లూరు డివిజన్ సౌజన్యశీతోడాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను నెల్లూరు ఎల్ ఐ సి డివిజన్ లోకార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం నాగిశెట్టి. ధర్మయ్య అధ్యక్షత న జరిగింది. ఈ కార్యాక్రమం లోముందుగా భారత రాజ్యాంగం – భారతీ యుల బాధ్యత అనే అంశం పై సదస్సు నిర్వహించారు. పలువురు ఈ అంశం పై వ్యక్తులు ప్రశాంగిశీచారు. భోదించు తదుపరి సేవా కార్య క్రామాలు నిర్వహించిన వారికీ లిజై భీమ్ సేవా అవార్డు తో సత్కరించారు. నెల్లూరు జిల్లా లోని పలు సేవా తత్పురులును సత్కరించారు. అందు లో భాగం గా నెల్లూరు జిల్లా కోట మండలం చెండోడు గ్రామానికి చెందిన ఎమ్. వి రావు. ఫౌండేషన్ ఛైర్మెన్ ముప్పవరపు. లీలా. మోహన్. కృష్ణ ను సాలువ, ఫీల్డ్, జై భీమ్ సేవ అవార్డు తో సత్కరించారు. ఈ కార్యక్రమశీ లో నెల్లూరు ఎల్ఐసి జోనల్ ఆఫీసర్లు డివిజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జగద్గురు ఆదిశంకరచార్యుల జయంతి ఉత్సవాలు



**వెంకటగిరి, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణం కర్ణకమ్మవీధి లోని శంకరమఠం నందు జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి జయంతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 4వ రోజు మంగళవారం ఆదిశంకరాచార్యుల వారికీ ఉదయం ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణ జరిగింది. సాయంత్రం నెల్లూరు కి చెందిన ప్రొఫెసర్ వి. వి. యస్ వినోద్ కుమార్ అన్నమాచార్య సంకీర్తనలు కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శంకరమఠం నిర్వాహకులు దర్భా సత్యనారాయణ మూర్తి ,దర్భా కృష్ణ మూర్తి సభ్యులు అవ్వారు సత్యనారాయణ , సుంకర రవి కుమార్,నట్రా రవి, ఇతర సభ్యులు పాల్గోన్నారు. అలాగే భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది.

## నూతన తహసీల్దార్‌ను కలిసిన మాజీ కౌన్సిలర్ ఆరి శంకరయ్య...

**వెంకటగిరి, ఏప్రిల్ 21(ప్రజా ప్రతిభ ):**



వెంకటగిరి నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ శిరీష ను మంగళవారం వైసీపీ నియోజకవర్గం ఆర్. టీ. ఏ విభాగం అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఆరి శంకరయ్య మర్యాద పూర్వకంగా కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వెంకటగిరి పట్టణ, మండలంలోని పలు రెవిన్యూ సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సత్వరం ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుకోవాలని ఆమెను శంకరయ్య కోరారు.

## అమెరికా-ఇరాన్ చర్చలపై ఆశలు..

**వరుసగా మూడో రోజూ లాభాల్లో మార్కెట్లు**

**అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ పొడిగింపు అవకాశాలు**

**753 పాయింట్ల లాభంతో 79,273 వద్ద ముగిసిన సెన్సెక్స్**

**211 పాయింట్లు పెరిగి 24,576 వద్ద స్థిరపడిన నిఫ్టీ**

**ఎఫ్ఎంసీజీ, రియల్టీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు**




**ముంబై:** అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు అందడంతో భారత స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అమెరికా, ఇరాన్ మధ్య జరగనున్న చర్చల్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించవచ్చనే ఆశలతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఫలితంగా, మంగళవారం ట్రేడింగ్‌లో సూచీలు భారీ లాభాలను నమోదు చేశాయి.

ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 753.03 పాయింట్లు లాభపడి 79,273.33 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 211.75 పాయింట్లు పెరిగి 24,576.60 వద్ద ముగిసింది. నెస్లే ఇండియా, ట్రెంట్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్లు సూచీల పెరుగుదలకు దోహదపడ్డాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ సానుకూల వాతావరణం కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.49 శాతం, స్మాల్‌క్యాప్ 0.88 శాతం మేర లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, రియల్టీ సూచీలు మంచి పనితీరు కనబరచగా, నిఫ్టీ ఫార్మా వెనుకబడింది.

సాంకేతికంగా, నిఫ్టీకి 24,600 స్థాయి వద్ద తక్షణ నిరోధం ఎదురవుతోందని, దానిని దాటితే 24,850, ఆపై 25,000 స్థాయిలకు చేరవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కింది స్థాయిలో 24,350--24,400 శ్రేణి తక్షణ మద్దతుగా పనిచేస్తుందని తెలిపారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు ఇరాన్, అమెరికా ప్రతినిధులు చర్చలు జరపనున్నారు. ఈ చర్చల్లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా పాల్గొననున్నారు. అయితే, బెదిరింపుల మధ్య చర్చలకు తాము సిద్ధంగా లేమని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ వ్యాఖ్యానించారు. మరోవైపు, ఒప్పందం కుదరకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ పరిణామాల మధ్య, భారత మార్కెట్లు మెరుగైన ఆర్థిక వ్యవస్థ, తగ్గుతున్న ముడి చమురు ధరలు, బలమైన క్యూ4 ఫలితాల మద్దతుతో తమ ప్రయాణాన్ని కొనసాగించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కొత్త ఇంజిన్‌తో బజాజ్ పల్సర్ ఎన్ఎస్400జెడ్...

**పాత ధరకే అదిరిపోయే ఫీచర్లు!**

**కొత్త 350సీసీ ఇంజిన్‌తో బజాజ్ పల్సర్ ఎన్ఎస్400జెడ్ విడుదల**

**పాత ధరకే కొత్త మోడల్... రూ. 1.93 లక్షల నుంచి ప్రారంభం**

**40 బీహెచ్ పీ పవర్, 33.2 ఎన్ఎమ్ టార్క్ అందించే కొత్త ఇంజిన్**

**డిజైన్‌లో మార్పుల్లేవు, రైడ్ మోడ్స్, ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఫీచర్లు యథాతథం**

**మెరుగైన మైలేజ్, పన్ను ప్రయోజనాల కోసమే ఈ మార్పు**



**న్యూఢిల్లీ:** ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ బజాజ్ ఆటో, తన పల్సర్ సిరీస్‌లో కీలకమైన అప్‌డేట్‌తో ముందుకొచ్చింది. బజాజ్ పల్సర్ ఎన్ఎస్400జెడ్ బైక్‌ను కొత్త 350సీసీ ఇంజిన్‌తో మార్కెట్లోకి విడుదల చేసింది. పాత 373ఎఎ ఇంజిన్ స్థానంలో ఈ కొత్త ఇంజిన్‌ను తీసుకొచ్చారు. ఆసక్తికరంగా, ఇంజిన్‌లో మార్పు చేసినప్పటికీ, ధరను మాత్రం పాతదే కొనసాగిస్తుండటం విశేషం.

ఈ కొత్త ఇంజిన్ 349.13సీసీ సామర్థ్యంతో వస్తోంది. ఇది 9,000 ఆర్పీఎమ్ వద్ద 40 బీహెచ్ పీ శక్తిని, 7,500 ఆర్పీఎమ్ వద్ద 33.2 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. పాత ఇంజిన్‌తో పోలిస్తే శక్తి కొద్దిగా తగ్గినా, రోజువారీ ప్రయాణాలకు అనుకూలంగా స్మూత్ రైడింగ్ అనుభూతిని అందిస్తుందని కంపెనీ చెబుతోంది. అంతేకాకుండా, ఈ మార్పు వల్ల పన్నుల పరంగా ప్రయోజనం కలగడంతో పాటు, ఇంధన సామర్థ్యం కూడా మెరుగుపడుతుంది. భవిష్యత్తులో రాబోయే డొమినార్ 400లో కూడా ఇదే ఇంజిన్‌ను ఉపయోగించనున్నారు.

ఇంజిన్‌లో మార్పులు చేసినప్పటికీ, బైక్ డిజైన్, స్టైలింగ్‌లో బజాజ్ ఎలాంటి మార్పులు చేయలేదు. మస్కులర్ స్టాన్స్, షార్ప్ బాడీ ప్యానెల్స్‌తో కూడిన అగ్రెసివ్ స్ట్రీట్‌ఫైటర్ లుక్‌ను కొనసాగించారు. ఫీచర్ల విషయానికొస్తే, పెరిమీటర్ ఫ్రేమ్, అప్‌సైడ్ డౌన్ ఫ్రంట్ ఫోర్కులు, వెనుకవైపు మోనోషాక్ సస్పెన్షన్, డ్యూయల్-ఛానల్ ఏబీఎస్, మల్టిపుల్ రైడ్ మోడ్స్, ట్రాక్షన్ కంట్రోల్ వంటివి ఉన్నాయి.

అన్నిటికంటే ముఖ్యంగా, కొత్త ఇంజిన్ అప్‌డేట్ చేసినా ధరను పెంచలేదు. దీని ఎక్స్-షోరూమ్ ధర సుమారు రూ. 1.93 లక్షలుగా ఉంది. ఈ ధరతో, తన సెగ్మెంట్‌లో అత్యంత విలువైన పెర్ఫార్మెన్స్ మోటార్‌సైకిళ్లలో ఒకటిగా ఇది నిలుస్తుంది. శక్తివంతమైన ఇంజిన్, ఆధునిక ఫీచర్లతో పల్సర్ ఎన్ఎస్400జెడ్ యువ రైడర్లకు మంచి ఆప్షన్‌గా కొనసాగుతోంది.

## యాపిల్ సంస్థ సీఈవో పోస్టు నుంచి వైదొలగనున్న టిమ్ కుక్



**శాన్ ఫ్రాన్సిస్కో:** యాపిల్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టు నుంచి టిమ్ కుక్‌వైదొలగనున్నారు. ఆయన ఆ కంపెనీ బోర్డులో ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ బాధ్యతలను స్వీకరించనున్నారు. ఇక యాపిల్ సంస్థ కొత్త సీఈవోగా జాన్ టెర్నస్ బాధ్యతలు స్వీకరిస్తారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి జాన్ టెర్నస్ ఆ బాధ్యతలు చేపట్టనున్నారు. యాపిల్ సంస్థ బోర్డు డైరెక్టర్లు ఈ మార్పును ఆమోదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ వరకు టిమ్ కుక్ సీఈవోగా కొనసాగనున్నారు. ఈ సమయంలో ఆయన టెర్నస్‌కు అధికారాలను హ్యాండోవర్ చేస్తారు. యాపిల్ సంస్థ కాబోయే సీఈవో జాన్ టెర్నస్ ప్రస్తుతం హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ శాఖకు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తున్నారు. యాపిల్‌కు చెందిన కీలక ఉత్పత్తులను డెవలప్ చేయడంలో టెర్నస్ ముఖ్య పాత్ర పోషించారు. సీఈవో పోస్టు నుంచి తప్పుకున్న తర్వాత టిమ్ కుక్ కంపెనీకి సహకరించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కంపెనీ పాలసీమేకర్లతో ఆయన చర్చించనున్నారు.

15 ఏళ్ల పాటు టిమ్ కుక్ సీఈవో పోస్టులో ఉన్నారు. 1998లో ఆయన యాపిల్ సంస్థలో చేరారు. 2011లో ఆ కంపెనీ సీఈవో అయ్యారు. యాపిల్ వాచ్, ఎయిర్‌పాడ్స్, యాపిల్ విజన్ ప్రో లాంటి కేటగిరీలన్నీ ఆయన సీఈవోగా ఉన్న సమయంలో వచ్చినవే. ఐక్లౌడ్, యాపిల్ పే, యాపిల్ టీవీ, యాపిల్ మ్యూజిక్ సర్వీసులు కూడా ఆయన తెచ్చినవే. యాపిల్ సంస్థ ఉత్పత్తులను విస్తృతం చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. కొత్త సీఈవోగా బాధ్యలు చేపట్టనున్నట్లు జాన్ టెర్నస్ కూడా యాపిల్ సంస్థలో సుమారు 25 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు.

# సొంతగడ్డపై సన్‌రైజర్స్ హ్యాట్రిక్..

**ఢిల్లీపై అద్భుత విజయం**

**హైదరాబాద్‌లో పరుగుల వరద.. ఢిల్లీపై 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ విజయం**

**విధ్వంసకర సెంచరీతో అదరగొట్టిన ఓపెనర్ అభిషేక్ శర్మ**

**బౌలింగ్‌లో మలింగ, హర్ష్ దూబే మాయ**

**ఈ విజయంతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరిన ఎస్ఆర్‌హెచ్**



**హైదరాబాద్:** ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. సొంత మైదానం రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ పరుగుల సునామీ సృష్టించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ అజేయ, విధ్వంసకర శతకంతో కదం తొక్కడంతో, ఢిల్లీ క్యాపిటల్స్‌పై 47 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. సొంతగడ్డపై సన్‌రైజర్స్ కు ఇది వరుసగా మూడో విజయం. ఈ విజయంతో ప్లేఆఫ్స్ దిశగా మరో అడుగు వేయడమే కాకుండా, పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది.



ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఫీల్డింగ్ ఎంచుకోగా, హైదరాబాద్ బ్యాటింగ్ ప్రదర్శన విధ్వంసక రీతిలో సాగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రత్యర్థి బౌలింగ్ ను ఊచకోత కోశాడు. కేవలం 68 బంతుల్లో 10 ఫోర్లు, 10 భారీ సిక్సర్లతో 135 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో ఢిల్లీ బౌలర్లకు చుక్కలు కనిపించాయి. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (37), ఇషాన్ కిషన్ (25) వేగంగా ఆడగా, చివరిలో హెన్రిచ్ క్లాసెన్ (13 బంతుల్లో 37) తనదైన శైలిలో మెరుపులు మెరిపించాడు. దీంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 2 వికెట్ల నష్టానికి 242 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.

భారీ లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ పోరాడినప్పటికీ, క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోవడంతో లక్ష్యానికి దూరంగా నిలిచిపోయింది. నితీశ్ రాణా (30 బంతుల్లో 57), సమీర్ రిజ్వీ (41), కేఎల్ రాహుల్ (37) రాణించినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా సన్‌రైజర్స్ బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. యువ పేసర్ ఎషాన్ మలింగ తన పదునైన బౌలింగ్‌తో ఢిల్లీ పతనాన్ని శాసించాడు. కీలకమైన డేవిడ్ మిల్లర్ (0), ట్రిస్టన్ స్టబ్స్ (27) సహా మొత్తం 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి నడ్డి విరిచాడు.

మరోవైపు, యువ స్పిన్నర్ హర్ష్ దూబే తన మాయాజాలంతో ఆకట్టుకున్నాడు. కేవలం 2 ఓవర్లు బౌలింగ్ చేసి 12 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు తీసి ఢిల్లీ ఓటమిని ఖాయం చేశాడు. దీంతో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 195 పరుగులకే పరిమితమైంది. ఈ గెలుపుతో సన్‌రైజర్స్ 7 మ్యాచ్‌లలో 4 విజయాలు, 8 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించడం ఆరెంజ్ ఆర్మీ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది.

## సీఎస్కేను వేధిస్తున్న గాయాలు..

**ఈసారి విధ్వంసక హిట్టర్ ఔట్..!**



**చెన్నై:** పంతొమ్మిదో సీజన్‌లో తేలిపోతున్న మాజీ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు కీలక బ్యాటర్ సేవల్ని కోల్పోయింది. పవర్ ప్లేలో చెలరేగుతూ చెన్నైకి బ్యాటింగ్ అస్త్రంగా మారిన ఆయుశ్ మాత్రే విషయంలో అనుకున్నదే జరిగింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో గాయపడిన మాత్రే టోర్నీకి దూరమయ్యాడు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో 18 ఏళ్ల మాత్రే తదుపరి మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని మంగళవారం సీఎస్కే ఎక్స్ వేదికగా వెల్లడించింది.

ఐపీఎల్ మేటి జట్లలో ఒకటైన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆటగాళ్ల గాయాలు వరస షాక్‌లిస్తున్నాయి. టోర్నీ ఆరంభం నుంచి ఎంఎస్ ధోనీ అందుబాటులో లేడు.. ఈమధ్యే సీనియర్ పేసర్ ఖలీల్ అహ్మద్ గాయంతో నిష్క్రమించగా.. ఇప్పుడేమో కుర్ర బ్యాటర్ ఆయుశ్ మాత్రే సైతం ఐపీఎల్‌కు దూరమయ్యాడు. ఎడమ కాలి కండరాల గాయంతో బాధ పడుతున్న అతడు కోలుకునేందుకు 6-12 వారాలు పట్టనుంది. దాంతో, వైద్యులు విశ్రాంతి సూచించినందున మాత్రే సేవల్ని చెన్నై కోల్పోనుంది. అండర్-19 వరల్డ్‌కప్ హీరోగా పంతొమ్మిదో సీజన్‌లో అడుగుపెట్టిన మాత్రే.. 6 మ్యాచుల్లో 177.87 స్ట్రయిక్ రేటుతో 201 పరుగులు సాధించాడు.

ఏప్రిల్ 18న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ నిర్దేశించిన 195 పరుగుల ఛేదనలో క్రీజులోకి వస్తూనే బౌండరీలతో చెలరేగిన మాత్రే.. ప్రఫుల్ హింగే ఓవర్లో ఐదు ఫోర్లతో చెలరేగాడు. అయితే.. రెండో పరుగు తీసే క్రమంలో అనూహ్యంగా ఎడమ కాలి కండరాలు పట్టేయడంతో మాత్రే ఇబ్బంది పడ్డాడు. ఓవర్లో క్లాసెన్ డైవింగ్ క్యాచ్‌తో ఔటైన మాత్రే.. నడవడానికి కష్టపడడంతో సహాయక సిబ్బంది చేయందించారు. మ్యాచ్ అనంతరం మాత్రే గాయంపై బ్యాటింగ్ కోచ్ స్పందించిన మైక్ హస్సీ.. ఐపీఎల్‌కు దూరమయ్యేలా ఉన్నాడని, కొత్త బ్యాటర్‌ను తీసుకుంటామని తెలిపాడు.

'కండరాల చీలిక వచ్చి ఉండవచ్చు.. ఆ గాయం తీవ్రత ఎంతలా ఉందనేది తెలియదు. ఒకట్రెండు రోజుల్లో మాత్రేకు స్కానింగ్ పరీక్ష చేయిస్తాం. ఒకవేళ గాయం తీవ్రత పెద్దదైతే అతడు టోర్నీకి దూరమవ్వడం ఖాయం. మాత్రే అందుబాటులో లేకపోవడం నిజంగా మాకు చెడు వార్త. అతడు చాలా మంచిగా ఆడుతున్నాడు. ఇప్పుడు అతడు గాయపడినందున మరొకరికి అవకాశం ఇవ్వక తప్పదు. మూడో స్థానంలో ఆడేందుకు కొందరు ఆటగాళ్లు ఉన్నారు. అయితే.. ఎవరికి చోటు దక్కుతుంది అనేది ఆసక్తిగా ఉంది' అని హస్సే వెల్లడించాడు.

## ఐపీఎల్ తర్వాత తీరిక లేని షెడ్యూల్..



**బీసీసీఐపై గంభీర్, గిల్ అసంతృప్తి!**

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ ఫైనల్ మే 31న జరగనుంది. తర్వాత టీమ్‌ఇండియా వరుస సిరీస్‌లతో బిజీబిజీ కానుంది. తీరిక లేకుండా మ్యాచ్‌ల షెడ్యూల్ రూపొందించడంపై కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బీసీసీఐపై అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. జూన్ 6-10 మధ్య ముల్లాన్‌పుర్‌లో భారత్, అఫ్గాన్ మధ్య టెస్టు మ్యాచ్ మొదలవుతుంది. ఈ మ్యాచ్‌కు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లతో సంబంధం లేదు. దీంతో అగ్రశ్రేణి ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చి యువ ఆటగాళ్లను బరిలోకి దింపాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

జస్‌ప్రీత్ బుమ్రా, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా వంటి సీనియర్లకు రెస్ట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఆకట్టుకున్న గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్, ఆకిబ్ నబీ, దేవదత్ పడిక్కల్ వంటి ఆటగాళ్లను అఫ్గాన్‌తో టెస్టు మ్యాచ్‌కు ఎంపిక చేసే అవకాశాలున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ 2026 ముగియగానే టీమ్‌ఇండియా వరుస సిరీస్‌లతో తీరిక లేకుండా గడపనుంది. జూన్‌లో అఫ్గానిస్థాన్‌తో టెస్టు మ్యాచ్, మూడు వన్డేలు ఆడనుంది. తర్వాత రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జులైలో ఇంగ్లాండ్‌లో పర్యటించి ఆతిథ్య జట్టుతో ఐదు వన్డేలు, మూడు టీ20ల్లో తలపడనుంది. జులై 23 నుంచి జింబాబ్వే, టీమ్‌ఇండియా మధ్య మూడు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది.

# టీ20 ప్రపంచకప్‌లో ఫిక్సింగ్ కలకలం..

**కెనడా క్రికెట్‌లో బిష్ణోయ్ గ్యాంగ్!**

**టీ20 ప్రపంచకప్‌లో కెనడా జట్టు మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు**

**కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వాపై ఐసీసీ అవినీతి నిరోధక విభాగం విచారణ**

**బజ్వాను కెప్టెన్‌గా నియమించడం వెనుక లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హస్తం**

**ఆటగాళ్లను బెదిరించి కెప్టెన్సీ ఇప్పించినట్లు సంచలన కథనం**

**ఈ కుంభకోణంలో కెనడా క్రికెట్ ప్రెసిడెంట్ పాత్రపైనా అనుమానాలు**



**న్యూఢిల్లీ:** ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో పెను సంచలనం రేగింది. కెనడా క్రికెట్ జట్టులో మ్యాచ్ ఫిక్సింగ్ కుంభకోణం బయటపడటంతో ఐసీసీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ స్కాండల్ వెనుక సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య కేసులో నిందితుడిగా ఉన్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హస్తం ఉన్నట్లు వెలుగులోకి రావడం క్రీడా ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కెనడా కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా ప్రమేయంపై ఐసీసీ అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) విచారణ జరుపుతోంది.

కెనడియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (సీబీసీ) ప్రచురించిన ఒక కథనం ప్రకారం ఈ ఫిక్సింగ్ వ్యవహారంలో బిష్ణోయ్ గ్యాంగ్ ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోంది. న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో దిల్‌ప్రీత్ బజ్వా అసాధారణంగా, ఖరీదైన ఓవర్ వేయడంతో అతనిపై అనుమానాలు మొదలయ్యాయి. దీంతో ఏసీయూ అధికారులు బజ్వాను ప్రశ్నించి, అతని మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

టీ20 ప్రపంచకప్‌కు కొన్ని వారాల ముందు బజ్వాను కెప్టెన్‌గా నియమించడం వెనుక పెద్ద కుట్రే జరిగిందని సీబీసీ కథనం పేర్కొంది. 2025 జులైలో కొందరు ఆటగాళ్లను బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు బెదిరించి, బజ్వాకు మద్దతివ్వాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. "బజ్వా ప్రమోషన్‌కు మద్దతివ్వకపోతే, నీకు, నీ కుటుంబానికి తీవ్ర పరిణామాలు తప్పవు" అని ఓ సీనియర్ ఆటగాడిని బెదిరించినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనను వ్యతిరేకించిన 'నోవా' అనే మరో ఆటగాడికి భయానక ఫొటోతో కూడిన మెసేజ్ పంపి హెచ్చరించినట్లు సమాచారం. డబ్బు సంపాదించడానికే మ్యాచ్‌లను ఫిక్స్ చేసేందుకు బజ్వాను కెప్టెన్‌గా నియమించారని 'నోవా' ఆరోపించారు. ఈ వ్యవహారంలో కెనడా క్రికెట్ ప్రస్తుత అధ్యక్షుడు అర్విందర్ ఖోసా పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బజ్వాను కెప్టెన్‌గా ప్రతిపాదించిన వారిలో ఖోసా కూడా ఉన్నారని, అయితే ఆయన ఈ ఆరోపణలను ఖండిస్తూ తనపై రాజకీయ కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. కెనడా ప్రభుత్వం ఇప్పటికే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన నేపథ్యంలో ఈ ముఠా ఏకంగా ఒక జాతీయ జట్టులోకి చొరబడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

# ప్యారడైజ్ కోసం రెండేళ్ల సమయం కేటాయింపు

## నటి కాయదు లోహార్ సంచలన నిర్ణయం



టాకీస్: తెలుగు సినీ పరిశ్రమలో ఒకే సినిమాకు ఏళ్ల తరబడి సమయం కేటాయించడం అరుదైన విషయం. గతంలో బాహుబలి వంటి భారీ ప్రాజెక్ట్ కోసం అనుష్క శెట్టి తన కెరీర్‌లో ఐదు సంవత్సరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో యువ నటి కాయదు లోహార్ కూడా సాహసోపేత నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న 'ప్యారడైజ్' సినిమా కోసం కాయదు లోహార్ దాదాపు రెండేళ్లుగా మరే ఇతర ప్రాజెక్ట్‌కి కమిట్ కాకుండా పూర్తిగా ఈ ఒక్క సినిమాపైనే దృష్టి పెట్టింది. ఎదుగుతున్న హీరోయిన్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పెద్ద రిస్క్‌గా సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవల కాయదు లోహార్ నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. అలాంటి సమయంలో కొత్త అవకాశాలను పక్కన పెట్టి ఒక్క ప్రాజెక్ట్‌పైనే ఆధారపడటం ఆమె కెరీర్‌కు సవాల్‌గా మారవచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ 'ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో హిట్ కాకపోతే, దాని ప్రభావం ఆమె భవిష్యత్తుపై పడే అవకాశముంది. అయితే ఈ సినిమాలో కాయదు పాత్ర కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా, నటనకు మంచి స్కోప్ ఉన్నట్టుగా తెలుస్తోంది. భావోద్వేగపూరిత సన్నివేశాల్లో తన ప్రతిభను చూపించే మంచి ఛాన్స్ ఆమెకు దక్కిందని సమాచారం. ఇదే కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్‌కి అంత సమయం కేటాయించినట్లు తెలుస్తోంది. నాని వంటి ప్రతిభావంతుడితో స్క్రీన్ షేర్ చేసుకోవడం కూడా కాయదు కెరీర్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమా సక్సెస్ అయితే, కాయదు లోహార్‌కు పెద్ద బ్రేక్ వచ్చే అవకాశం ఉంది. మరోవైపు పరిశ్రమలో వరుస సినిమాలు చేయడం కూడా నటీమణుల కెరీర్‌కు ముఖ్యమే. ఒకే ప్రాజెక్ట్‌పై ఎక్కువ కాలం ఆధారపడితే ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. గతంలో 'సైజ్ జీరో' కోసం అనుష్క తీసుకున్న రిస్క్ తర్వాత ఆమె కొంతకాలం గ్యాప్ తీసుకోవాల్సి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాయదు లోహార్ తీసుకున్న ఈ నిర్ణయం సక్సెస్ అవుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. 'ప్యారడైజ్' విడుదల తర్వాత ఆమె టాలీవుడ్‌లో టాప్ లీగ్‌లో చేరుతుందా అనే ప్రశ్నకు సమాధానం దొరకనుంది.

## షూటింగ్ పూర్తి చేసుకున్న రజనీకాంత్ 'జైలర్-2'

### సెట్‌లో కేక్ కట్ చేసిన తలైవా



**టాకీస్:** సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'జైలర్ 2' షూటింగ్ పూర్తయింది. ఈ విషయాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. గతేడాది ఘన విజయం సాధించిన 'జైలర్' సినిమాకు ఇది సీక్వెల్ కావడంతో దీనిపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

షూటింగ్ పూర్తయిన సందర్భంగా సన్ పిక్చర్స్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. 'జైలర్ 2' సెట్‌లో కేక్ కట్ చేస్తున్న ఫోటోలను పంచుకుంది. ఈ వేడుకలో రజినీకాంత్, దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్, నటుడు వసంత్ రవి తదితరులు పాల్గొన్నారు. గతేడాది మార్చిలో ప్రారంభమైన ఈ సినిమా చిత్రీకరణ సుమారు 13 నెలల పాటు కొనసాగింది.

2023లో విడుదలైన 'జైలర్' ప్రపంచవ్యాప్తంగా రూ. 600 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు అదే టీమ్‌తో 'జైలర్ 2' వస్తుండటంతో సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ సీక్వెల్‌లో రమ్యకృష్ణతో పాటు మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తమ అతిథి పాత్రల్లో మళ్లీ కనిపించనున్నారు.

షూటింగ్ పూర్తి కావడంతో, సినిమా పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. 2026 ద్వితీయార్ధంలో సినిమాను విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.

ఇదిలా ఉండగా, ఈ సినిమా డిజిటల్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సుమారు రూ. 160 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. త్వరలోనే మేకర్స్ విడుదల తేదీని ప్రకటిస్తారని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ట్రంప్‌కు ఇరానీ టీ ఆఫర్ చేసిన తరుణ్ భాస్కర్



**టాకీస్:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఓ నిర్ణయంతో యువకుడి జీవితం ఎన్ని మలుపులు తిరిగింది.. అనే కథాంశంతో రూపొందిన చిత్రం 'గాయపడిన సింహం'. మే 1న థియేటర్‌లలో సందడి చేయనుంది. ఏప్రిల్ 30నే విదేశాల్లో రిలీజ్ కానుంది. ఇరాన్‌లో మాత్రం ఇది విడుదల కావడం లేదని తెలుపుతూ తాజాగా ఫన్నీ ఏఐ వీడియోను టీమ్ పంచుకుంది. ట్రంప్‌నకు టీ ఇచ్చిన తరుణ్ భాస్కర్ ఇది ఇండియన్ టీ కాదు, ఇరాన్ టీ అని చెప్పడం.. అక్కడ ఈ సినిమా విడుదల చేయొద్దని ట్రంప్ ఆదేశించారంటూ సరదాగా ఉందీ వీడియో. కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో తరుణ్ భాస్కర్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటించారు.

## జూన్ 11న డ్రాగన్ మూవీ విడుదల



**టాకీస్:** ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రానున్న డ్రాగన్ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ సినిమాను వచ్చే ఏడాది జూన్ 11న విడుదల చేయనున్నట్లు తెలిపింది. తుపాను తన లక్ష్యాన్ని కనుగొంది. 2027 జూన్ 11న థియేటర్‌లలో తుపాను రావడం ఖాయం అంటూ కొత్త విడుదల తేదీతో పాటు ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపింది. మొదట ఈ సినిమాను ఈ ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ భావించారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండడంతో దీన్ని ఈయేడాది జూన్ 25కు వాయిదా వేశారు. అయితే ఇంకా షూటింగ్ పూర్తికాకపోవడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు మిగిలిఉండడంతో ఇప్పుడు వచ్చే ఏడాదికి వాయిదా వేశారు. ప్రశాంత్ నీల్ మేకింగ్ విషయంలో ఎక్కడా రాజీపడకుండా దీన్ని రూపొందిస్తున్నారు. సినిమా ఆలస్యమైనా.. అభిమానులు కోరుకునేలా ఉండేలా చూస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. 'డ్రాగన్' అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ తన లుక్ మార్చుకున్నారు. బరువు తగ్గి నాజూగ్గా కనిపిస్తున్నారు. ఇటీవల తన జిమ్ ఫొటో విడుదల చేయగా అది వైరల్ అయింది. దీంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## శివాజీ చరిత్ర ఆధారంగా రాజా శివాజీ



**టాకీస్:** మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరగాథను వెండితెరపై ఆవిష్కరిస్తూ రితేష్ దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'రాజా శివాజీ' చిత్రం ప్రస్తుతం దేశవ్యాప్తంగా సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చారిత్రక చిత్రానికి రితేష్ దేశ్‌ముఖ్ స్వయంగా దర్శకత్వం వహిస్తుండగా, ఆయన భార్య జెనీలియా దేశ్‌ముఖ్ తన సొంత నిర్మాణ సంస్థ ముంబై ఫిల్మ్ కంపెనీ మరియు జియో స్టూడియోస్ భాగస్వామ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే భారీ విజువల్స్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఒక కీలకమైన ప్రతినాయక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం చేసిన పోరాటాన్ని, ఆయన సాహసాలను ఎంతో గ్రాండ్‌గా చూపించబోతున్న ఈ సినిమాను మరాఠీ మరియు హిందీ భాషల్లో ప్రధానంగా రూపొందించారు. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా మే 1వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## 'సూర్య బి పాజిటివ్' చిత్రం టీజర్ విడుదల

టాకీస్: కాళీ క్రాఫ్ట్స్ మరియు నిర్మలం డ్రామాస్ బ్యానర్లపై సుబ్బా మాధవరపు దర్శకత్వంలో రూపొందిన 'సూర్య బి పాజిటివ్' చిత్ర టీజర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు కౌశిక్ పెగల్లపాటి (కిష్కింధపురి ఫేమ్), మురళీకాంత్ దేవసోత్ (దండోరా ఫేమ్) ముఖ్య అతిథులుగా హాజరై చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు. చరణ్ పీసర్ల హీరోగా నటిస్తూ డైలాగ్స్ రాయడంలోనూ పాలుపంచుకున్న ఈ చిత్రంలో యానీ డయానా, దివ్య విశ్వకర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. టీజర్ ఆవిష్కరణ అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన మురళీకాంత్ దేవసోత్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ఒక సినిమాను నిర్మించడం ఎంత కష్టమో తనకు తెలుసని, అమెరికాలో ఉద్యోగం చేస్తూనే సుబ్బా మాధవరపు ఇక్కడికి వచ్చి పట్టుదలతో ఈ సినిమాను పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. టీజర్‌లోని విజువల్స్, నటీనటుల ప్రతిభ సినిమాపై ఆసక్తిని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మరో అతిథి కౌశిక్ పెగల్లపాటి మాట్లాడుతూ, చరణ్ తనకు కాలేజీ జూనియర్ అని, హీరోగా గుర్తింపు తెచ్చుకోవాలనే తపన అతనిలో బలంగా ఉందని అన్నారు. టీజర్ ఎడిటింగ్ స్టైల్ చాలా ప్రత్యేకంగా ఉందని, ఒక సామాన్యుడి కథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న



తీరు ప్రేక్షకులను మెప్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హీరో చరణ్ పీసర్ల తన ప్రసంగంలో ఉద్వేగానికి లోనయ్యారు. గతంలో మూడు సినిమాలు చేసినా అవి విడుదల కాలేదని, ఈ నాలుగవ ప్రయత్నం ద్వారా నటుడిగా ప్రేక్షకుల నుంచి అర్హతను ఆశిస్తున్నానని తెలిపారు. నటి సుజాత దీక్షిత్ మాట్లాడుతూ, తన నిజస్వరూపానికి భిన్నంగా ఈ చిత్రంలో నిశ్శబ్దంగా ఉంటూ కళ్ళతో పలికించే పాత్రను దర్శకుడు తనతో చేయించారని తెలిపారు. హీరోయిన్లు యానీ డయానా, దివ్య విశ్వకర్మ తమకు తెలుగు రాకపోయినా చిత్ర బృందం ఎంతో సహకరించిందని, ఇదొక మంచి అనుభూతిని ఇచ్చిందని అన్నారు.

## తెలుగులోకి మలయాళం బ్లాక్ బస్టర్..

టాకీస్: మలయాళ చిత్ర పరిశ్రమలో బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన బ్లాక్ బస్టర్ మూవీ 'వాలా 2' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్ర తెలుగు ట్రైలర్‌ను నేచురల్ స్టార్ నాని సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ట్రైలర్ చూస్తుంటే, ఇది కేవలం నవ్వులే కాదు, యువత ఆలోచనలను ప్రతిబింబించే చిత్రమని అర్థమవుతోంది. చదువులో వెనుకబడి, ఇంట్లో తిట్లు తింటూ, సమాజంలో తమకంటూ ఒక గుర్తింపు కోసం పోరాడే నలుగురు సామాన్య కుర్రాళ్ల కథే ఈ 'వాలా 2'. కామెడీ, ఎమోషన్స్ మరియు స్నేహం కలగలిసిన ఈ ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. మలయాళంలో ఈ చిత్రం ఇప్పటికే రూ.210 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, గత రికార్డులను తిరగరాసింది. షైన్ స్క్రీన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. హషీర్, అలన్ బిన్ సిరాజ్, అజిన్ జాయ్, వినాయక్ ప్రధాన పాత్రల్లో నటించగా, సావిన్ ఎా దర్శకత్వం వహించారు. ఈ వేసవి సందడిని రెట్టింపు చేస్తూ ఏప్రిల్ 24, 2026న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది.




Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341